ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 28, ఆగష్టు 2023 16 పేజీలు



బీఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు

బీఆర్ఎస్‌కు ఓటేస్తే కాంగ్రెస్‌కు వేసినట్లే

-బీజేపీ ముఖ్యమంత్రే తలంబ్రాలతో భద్రాద్రి వస్తారు

ఖమ్మం సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

రైతులకు భరోసా ఇచ్చేందుకే ఖమ్మం సభ : కిషన్‌రెడ్డి

బీజేపీ సభకు భారీ సంఖ్యలో తరలివచ్చిన జనం

పటిష్ట బందోబస్తు ఏర్పాటు

# కేసీఆర్ సర్కార్ పతనం..

# ఖాయం

కారు స్టీరింగ్‌ను మజ్లీస్ పార్టీ చేతిలో పెట్టిన కేసీఆర్‌తో బీజేపీ పొత్తు పెట్టుకునే ప్రసక్తే ఉండబోదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. మజ్లీస్ పార్టీ ఉన్న ఏ వేదికనూ తమ పార్టీ పంచుకోబోదని తేల్చి చెప్పారు. రైతు గోస-బీజేపీ భరోసా పేరుతో ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ పార్టీలను తాము వేరుగా చూడటం లేదని బీఆర్ఎస్‌కు ఓటేస్తే కాంగ్రెస్‌కు వేసినట్టేనని అన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను మోసగించిన కేసీఆర్ ప్రభుత్వానికి పతనం ఖాయమైందని దుయ్యబట్టారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీరామచంద్రుని భక్తుల మనోభావాలను కేసీఆర్ కించపరుస్తున్నాడని దుయ్యబట్టారు. ఓవైసీ చేతిలోని కారు స్టీరింగ్ రాముడి చెంతకు పోనీయట్లేదని ఎద్దేవా చేశారు.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

2 లో..





# తుమ్మలకు..

# అభయ హస్తం

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కాంగ్రెస్ పార్టీ కళ్లకద్దుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ప్రభావం చూపనున్న తుమ్మలకు అభయ హస్తం చాచింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి కే శివకుమార్ పర్యవేక్షణలో జరుగుతున్న చర్చల్లో తుమ్మలకు పెద్ద పీట వేయడానికే అధిష్టానం అంగీకరించింది. పాలేరుతో పాటు మరో జనరల్ స్థానంలో ఓ కీలక నేతకు సీటు కేటాయించే విషయంలో కూడా అధిష్టానం నుండి స్పష్టమైన హామీ లభించినట్లు తెలుస్తోంది. జిల్లాలో మిగిలిన స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు భాధ్యతను తుమ్మల భుజస్కంధాలపై పెట్టేలా కాంగ్రెస్ పెద్దల చర్చలు సాగుతున్నట్లు సమాచారం.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

కళ్లకద్దుకున్న కాంగ్రెస్

6న గండుగలపల్లికి రేవంత్

ఖమ్మంలో జరిగే బీసీ డిక్లరేషన్ సభలో చేరిక

తుమ్మలతో కొనసాగుతున్న బిఆర్ఎస్ రాయభారాలు

నేడు కీలక నేత ఖమ్మం రాక?



16లో..

## వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి : కలెక్టర్

## ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



16లో..

# కేసీఆర్ సర్కార్ పతనం ఖాయం

(మొదటి పేజీ తరువాయి..)



ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ నాటి నుండి వస్తున్న శ్రీరామనవమి ఆనవాయితీని కేసీఆర్ ఎందుకు పక్కకు పెట్టారని ప్రశ్నించారు. చివరకు భద్రాచలం రామయ్యను కూడా చిన్న చూపు చూస్తూ కళ్యాణానికి తలంబ్రాలు తెచ్చే సమయం కూడా లేని కేసీఆర్ భవిష్యత్‌లో భద్రాచలం రావాల్సిన అవసరం కూడా ఉండదని అన్నారు. వచ్చే సీతారాముల కళ్యాణానికి తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఉంటుందని బీజేపీ ముఖ్యమంత్రి ప్రభుత్వ లాంఛనాలతో భద్రాచలం వస్తారని జోష్యం చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వ అక్రమాలను నిలదీస్తున్న బీజేపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. కేసులకు భయపడి భాజాపా కార్యకర్తలు వెనక్కి తగ్గుతారని అనుకోవటం కేసీఆర్ అవివేకం అన్నారు. నిరుద్యోగుల కోసం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పోరాడుతుంటే అరెస్టులు చేయించారని, శాసనసభ నుండి ఈటెల రాజేందర్‌ను బయటకు పంపించి గొంతు నొక్కారని ఆరోపించారు. మళ్లీ కేసీఆర్ లేదా ఆయన కొడుకు ముఖ్యమంత్రి కావాలని కలలు కంటున్నారని కాని కానివ్వమన్నారు. రానున్న ఎన్నికలలో 4జి, 3జి, 2జిలు కలిసి ప్రభుత్వంలో భాగం పంచుకోవాలను కుంటున్నాయన్నారు. కాంగ్రెస్ సర్కార్ 10 ఏండ్ల ఏలుబడిలో 22వేల కోట్లు రైతులకు ఖర్చు చేస్తే గత రెండు విడతల భాజాపా ప్రభుత్వంలో 125 వేల కోట్లు అందించిందన్నారు. అలాగే 7 లక్షల కోట్ల రుణాలను రైతులకు కాంగ్రెస్ అందిస్తే, బీజేపీ తన 10 ఏండ్లలో 20 లక్షల కోట్ల రుణాలను రైతులకు ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 265 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తే, మా సర్కార్ 365 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ స్థాయికి చేరుకుందని చెప్పారు. కేసీఆర్ సర్కార్ ధానయం కొనుగోలునూ రాజకీయం చేస్తుందని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేవలం కాంగ్రెస్ పార్టీ 2 లక్షల కోట్లిస్తే, ఒక్క తెలంగాణకే భాజాపా సర్కార్ 28 0 లక్షల కోట్లిచ్చినట్లు ప్రకటించారు. ఇంకా తెలంగాణలో 33 లక్షల కుటుంబాలకు శౌచాలయాలను, 1.90 కోట్ల కుటుంబాలకు 5 కేజీల బియ్యాన్ని, 12 లక్షల కుటుంబాలకు ఉజ్వస్ గ్యాస్ సిలిండర్‌లు పంపిణీ చేశామని అమిత్‌షా తెలిపారు. 2.50 లక్షల మందికి ఇళ్ళను పంపిణీ చేశామన్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న బీజేపీని అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.





### రైతులకు భరోసా ఇచ్చేందుకే ఖమ్మం సభ : కిషన్‌రెడ్డి

రైతుకు భరోసా ఇచ్చేందుకే ఖమ్మం సభ అని కిషన్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 8 సంవత్సరాలుగా ప్రజలను ఎలా వంచించిందో అందరికీ అర్థమైందన్నారు. రైతుల రుణమాఫీ 4 సంవత్సరాలుగా వాయిదా వేసి ఎన్నికల ముందు గారడీ చేయడంపై వ్యంగ భాణాలు సంధించారు. రుణమాఫీ అన్న కేసీఆర్ వాటి రద్దు వడ్డీలకే సరిపోలేదన్నారు. రైతులకు అన్యాయం జరుగుతుంటే కేసీఆర్ మౌనంగా ఉన్నారని అన్నారు. రైతుల ఆత్మహత్యలకు పెరిగాయని, పంటల బీమా పథకం అమలుకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రైతాంగానికి భరోసా ఇచ్చేందుకే ఖమ్మంలో ఈ సభ నిర్వహించామని, తెలంగాణలో బీజేపీ అధికారం లోకి రాగానే రైతాంగాన్ని ఆదుకోవడంతో పాటు ధరణి అక్రమాలపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు.

### సీఎం కేసీఆర్ దొంగ దీక్షను బయటపెట్టిన జిల్లా ఖమ్మం : బండి సంజయ్

అవినీతిపరుల గుండెల్లో కేంద్ర హోం శాఖమంత్రి అమిత్‌షా చిచ్చర పిడుగు అని బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. రైతు గోస-బీజేపీ భరోసా పేరిట జరిగిన బహి రంగ సభలో ఎంపీ బండి సంజయ్ ప్రసంగిం చారు. సీఎం కేసీఆర్ దొంగ దీక్షను బయట ెట్టిన జిల్లా ఖమ్మం జిల్లా అని, కేసీఆర్ మళ్లీ మోసం చేసేందుకు ప్రజల ముందుకు వస్తు న్నారని, కేసీఆర్‌కు ఎన్నికలు వస్తేనే హామీలు గుర్తుకు వస్తాయని బండి ఎద్దేవా చేశారు. కేసీఆర్, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణ బాగుపడుతుందన్నారు.

### సబ్సిడీలన్నీ ఎత్తేశారు : ఈటల రాజేందర్

రైతులకు దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు ఇస్తామని చెప్పిన కేసీఆర్ అన్ని బంద్ చేశారని, ట్రాక్టర్లపై సబ్సిడి ఎత్తేశారని ఈటల రాజేందర్ మండిపడ్డారు. డ్రిప్ ఇరిగేషన్ లేదని, రైతులకు పంట అమ్ముకోవాలంటే వారం పాటు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందని ఈటల విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రైతులు పండించిన ప్రతి గింజను కొంటామన్నారు. రైతులకు ఇవ్వాల్సిన అన్ని సబ్సిడీలు ఇస్తామన్నారు. తెలంగాణలో పేదలకు ఇప్పటికే సొంత ఇంటి కల నెరవేరలేదని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పేదలందరికీ స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ బహిరంగ సభలో బీజేపీ నేతలు తరుణ్‌చుగ్, రఘునందన్‌రావు, డికె అరుణ, లక్ష్మణ్, శృతి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఇంద్ర సేనారెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



## నాటుసారా ధ్వంసం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని గోవిందాపురం, పేరాయిగూడెం గ్రామాల్లో నాటుసారా విక్రయిస్తున్న విక్రయ దారుల వద్ద ఆ గ్రామాల యూత్ ఆధ్వర్యంలో నాటుసారాను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. నాటుసారా విక్రయాలు పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలో గోవిందాపురం, పేరాయిగూడెం గ్రామాల్లో విచ్చలవిడిగా విక్రయిస్తుండడంతో ఆ గ్రామాలకు చెందిన యువకులు ఎన్ని సార్లు విక్రయదారులకు చెప్పినా నాటుసారా అమ్మకాలు మానేయడం లేదని, దీంతో చైతన్యవంతులై నాటుసారా విక్రయదారులపై ఆదివారం సాయంత్రం యువకులందరూ వెళ్ళి నాటుసారా స్వాధీనం చేసుకుని రోడ్డుపై పోసి నిప్పు అంటించారు. ఇటీవల అనేకమంది నాటుసారాకు బానిసలై మృత్యువాత పడుతున్నారని, అనారోగ్యంతో ఆసుపత్రి పాలై ఆర్థికంగా నష్టపోతున్నారని, వారినే నమ్ముకున్న కుటుంబసభ్యులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతుండడంతో ఇది గమనించిన ఆయా గ్రామాలకు చెందిన యువకులు నాటుసారాను పట్టుకుని ధ్వంసం చేశారు. నాటుసారా తయారీ దారులు విక్రయదారులపై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారుల ఉక్కుపాదం మోపి వాటిని నివారించాలని యువకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:



కొత్తగా ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు, ఓటరు జాబితాను సరి చూసుకోవడం వంటివి చేపట్టేందుకు ఆగస్టు 26,27 తేదీలతో పాటు వచ్చే నెల సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు ప్రచార కార్యక్రమాలుగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. జిల్లాలోని ప్రజలు ముఖ్యంగా ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 18 సంవత్సరాలు పైబడిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అదేవిధంగా ఎవరైనా చిరునామా మార్పు, పేర్లలో తప్పు ఉన్నట్లయితే సరిచేసుకోవాలని ఆయన కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రత్యేక ప్రచార రోజులలో భాగంగా ఆదివారం ఆయన నల్లగొండ పట్టణంలో డి.ఈ.ఓ కార్యాలయంలో 61,63 నెంబర్ పోలింగ్ కేంద్రాలు, డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన 75,76,78,81 పోలింగ్ కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 26,27తో పాటు సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమ రోజులుగా నిర్వహించడం జరుగుతున్నదని ఈ నాలుగు రోజుల్లో ఆయా పోలింగ్ కేంద్రాలలో బూత్‌స్థాయి అధికారులు వారి పోలింగ్ కేంద్రాలలోనే ఉంటూ ఎవరైనా 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకున్నట్లయితే వారికి ఫారం 6 ఇవ్వడం, అదేవిధంగా చిరునామా మార్పు, చనిపోయిన వారి పేర్లు శాశ్వతంగా వలస వెళ్ళిన ఓటరు పేరు తొలగింపు వంటివి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాలను తనిఖీ సందర్భంగా కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందకు వచ్చిన ఫారాలు, చనిపోయిన ఓటర్లు వివరాలు, దివ్యాంగులు, డుప్లికేట్ ఓటర్ ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. 18 నుండి 25 సంవత్సరాలు వయసు పూర్వయినప్పటికి ఇంకా ఓటరుగా నమోదు చేసుకోకుండా ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న ఫారాలపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని, ఇలాంటి వాటిని జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## తుమ్మలకు అభయ 'హస్తం'

(మొదటి పేజీ తరువాయి..)

అదలా ఉండగా తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడానికి గాను పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 6న గండుగలపల్లికి వస్తున్నట్లు సమాచారం. అనంతరం పార్టీలో చేరే ముహూర్తాన్ని నిర్ణయించి అదే రోజున ఖమ్మం వేదికగా కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ సభను నిర్వహించబోతున్నట్లు తెలుస్తోంది.

అదలాఉండగా తుమ్మలను బుజ్జగించేందుకు బిఆర్ఎస్ ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆదివారం ఓ ఉన్నతాధికారిణి నుండి ఫోన్ రాగా తనకు ఎవరితోనూ మాట్లాడే ఉదేశ్యం లేదని ఖరాఖండిగా చెప్పినట్లు సమాచారం. కాగా చివరి ప్రయత్నంగా బిఆర్ఎస్ కీలక నేత సోమవారం గండుగలపల్లికి వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏదేమైనప్పటికీ అనుచరుల నుండి వస్తున్న ఒత్తిడి మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరడానికే తుమ్మల నిర్ణయించుకున్నట్లు స్పష్టమౌతోంది.

## యాదాద్రిలో వైభవోపేతంగా పవిత్రోత్సవాలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

శ్రీయాదాద్రిలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్న పవిత్రోత్సవములలో భాగంగా రెండువ రోజున ఉదయం అగ్ని ప్రతిష్ట, మూల మంత్ర, మూర్తి మంత్ర హోమములు జరిగాయి. విశేషంగా జితంతే స్తోత్రంతో హోమాన్ని నిర్వహించి పూర్ణాహితి గావించారు. అనంతరం శ్రీస్వామి వారికి పవిత్రధారణ చేశారు. సాయంత్రానికి శంఖరానికి పోధ చోపచారములు అందించి పవిత్ర ధారణ జరిపించారు. నేడు ఉదయం మహాపూర్ణాహుతి వైభవంగా జరుగనుంది.



అనంతరం ఆచార్యాది అర్చకులకు భకులందరిని పవిత్రతను అందజేశారు.

# అమిత్ షా పర్యటనకు ముందస్తు అరెస్టులు



**కారేపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా కారేపల్లి పోలీసులు మండల న్యూడెమోక్రసీ కార్యదర్శి వై ప్రకాష్, ప్రగతి శీల మహిళ సంఘం జిల్లా కార్యదర్శి వై జానకిలను ప్రగతిల ప్రజాజ్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి మస్తాన్లను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని వారిని ఏలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని ప్రగతిశీల యువజన సంఘం శంకర్, గొర్రెపాటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కారేపల్లిలో ఆదివారం వారు మాట్లాడుతూ... నేడు దేశంలో మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకువచ్చి అడవి సంపద అడవిలో నివసిస్తున్నటువంటి ఆదివాసీలను తరిమివేయడం కోసం తీసుకొచ్చిన నల్ల చట్టాలను వ్యతిరేకిస్తున్నామన్నారు. రైతాంగానికి మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల పక్షాన ఆదివాసీల పక్షాన నిలబడకుండా కార్పొరేట్ శక్తులకే కొమ్ముకాస్తునటువంటి మోడీ అమిత్‌షాలు ఈ దేశంలో తిరగటానికి వీలు లేదన్నారు. మణిపూర్‌లో జరిగిన మారణహోమం మంటలు అరకముందే దేశంలో అమిత్ షా పర్యటనలు చేయటం సరైనటువంటి పద్ధతి కాదని రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల పర్యటన కోసమే వస్తున్న అమిత్ షాను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన నాయకులను తక్షణమే దేశరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# వెంకట్యాతండాలో మొక్కలు నాటే కార్యక్రమం



**కారేపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
వాతావరణ కాలుష్యాన్ని అఘిగమించాలంటే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వెంకటయ్యతండా సర్పంచ్ బానోతు బుల్లి అన్నారు. సింగరేణి మండలం వెంకట్యాతండా గ్రామపంచాయితీలో ఆదివారం కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భావితరాలకు ఆహ్లాదకరమైన జీవన విధానం దిశగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి మొక్కను బ్రతికించే బాద్యత ప్రతి ఒక్కరిదని సూచించారు. మొక్కలు పెరగడం వల్ల మంచి గాలినిచ్చి, అనారోగ్యం నుండి ఆరోగ్యంగా ఉండగలుగుతామన్నారు. గ్రామంలోని రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలను పంచాయితీ సిబ్బంది సంరక్షించాల్సిన బాద్యతను తీసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని రైతులు పొలం గట్లపై మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బాలునాయక్, శోభన్‌బాబు, పంచాయితీ కార్యదర్శి లోకేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకోజీ, పంచాయితీ సిబ్బంది దేవ్‌సింగ్, బుక్ కీపర్ బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యంలో కల్తీ

**ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 26**
మండలంలోని కలకోట పంచాయతీలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యంలో కల్తీని గ్రామస్తులు గుర్తించారు. అచ్చం బియ్యంను పోలి ఉండి నానబెట్టినపుడు ఉబ్బి తేడాగా ఉండడంతో వాటిని గుర్తించి వేరు చేశారు. వాటిని పరిశీలించగా అవి ప్లాస్టిక్ బియ్యం అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ బియ్యం తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు.

***బియ్యం కల్తీ నిరోధించి.. ప్రజల ఆరోగ్యం కాపాడాలి : కలకోట సర్పంచ్ యంగల దయామణి***

రేషన్ బియ్యం ఎక్కువగా పేదలు తింటున్నారని, దీంతో వారికి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి ఈ కల్తీని నిరోధించి ప్రజల ఆరోగ్యం కాపాడాలని కలకోట సర్పంచ్ యంగల దయామణి అన్నారు. అధికారులు తనిఖీ చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలని, కల్తీ లేని బియ్యం సరఫరా చేయాలని ఆమె కోరారు.

## వేగంగా జరుగుతున్న సత్తుపల్లి గ్రంథాలయ పనులు

**సత్తుపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త:**
నిరుద్యోగులైన యువతీ, యువకులే కాకుండా, సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు విజ్ఞానాన్ని సమూపర్జించి పెట్టే

విజ్ఞాన గని గ్రంథాలయాలు. ఇలాంటి గ్రంథాలయం అధునాతమైన హంగులతో అద్భుతంగా నిర్మించి మారు మూల ప్రాంతాలలోని యువతీ, యువకులకు, విద్యార్ధినీ, విద్యార్ధులకు విజ్ఞానాన్ని అందించాలనే ధ్యేయంతో హెట్రో డ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు, నియోజకవర్గ వాస్తవ్యులు డా. బండి పార్ధసారథిరెడ్డి సౌజన్యంతో సత్తుపల్లిలో శాఖా గ్రంథాలయం నిర్మిస్తున్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ డా. బండి పార్ధసారథి రెడ్డి ఈ ప్రాంతంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి రాజ్య సభ మెంబర్‌గా (ఎంపీ) ఇవ్వడం జరిగింది. ఇచ్చిన ఈ పదవి కాలం పూర్తయ్యేలోపే తన సొంత నియోజకవర్గంలో ప్రభుత్వ నిధులే కాకుండా తన సొంత నిధులతో గ్రామాలలో ప్రజలకు అవసమైన పనులు చేస్తానని ముందకు వచ్చారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి ఆర్టీసీ డిపో ప్రధాన రహదారి పక్కనే రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎంపీ బండి పార్ధ సారథి రెడ్డి సొంత నిధులతో ఆధునిక టెక్నాలజీతో గ్రంథాలయాన్ని నిర్మిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా అన్ని హంగులతో ఇక్కడ ఈ గ్రందథాలయ నిర్మాణాన్ని చేపట్టారు. జీప్లస్ 1 గా నిర్మించే ఈ గ్రంథాలయంలో రీడింగ్ రూమ్, లైబ్రరీ గది, కంప్యూటర్, డిజిటల్ గది తదితర వసతులతో పాటు గ్రంథాలయం పైన మీటింగ్ హాలుతో ఈ గ్రంథాలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ గ్రంథాలయ నిర్మాణ పనులు చేపట్టి 45 రోజులు కావస్తున్నాయి. సత్తుపల్లి పట్టణానికి చెందిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు కోరిక మేరకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో ఎంపీ బండి పార్ధసారథి రెడ్డి విద్య యొక్క ఆవశ్యతను గుర్తించి ముందుకు వచ్చి గ్రంథాలయ నిర్మాణాన్ని రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు. ఈ శాఖ గ్రంథాలయం ద్వారా మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్ధులకు డిజిటల్ ద్వారా అనుసంధానం చేయనున్నారు. విద్యా ద్వారా సమాజంలో మంచి గుర్తింపు తేవడంతో పాటు దేశ, విదేశాలలో స్థిరపడి జీవితాలను మెరుగు పరుచుకోవచ్చని ఎంపీ బండి పార్ధ సారథిరెడ్డి పలు సమావేశాలలో విద్య గుర్తించి ప్రస్తావించేవారు.

100 రోజులలో నిర్మాణాలు పూర్తి చేస్తాం : చైర్మన్



సత్తుపల్లి పట్టణంలో ఖమ్మం వైపు వెళ్లే ప్రధాని రహదారి పక్కనే నూతన టెక్నాలజీతో అన్ని హంగులతో నిర్మిస్తున్న శాఖ గ్రంథాలయం నిర్మాణ పనులను 100 రోజులలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు ప్రభాత వార్తతో చెప్పారు.



ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో ఈ గ్రంథాలయ నిర్మాణానికి కావాల్సిన నిధులు సొంతంగా ఖర్చు చేయడానికి ముందుకు వచ్చిన రాజ్య సభ సభ్యులు డా. బండి పార్ధసారథిరెడ్డి కి చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి గ్రంథాలయ నిర్మాణాలు అక్టోబర్ నెలలోగా పూర్తి చేస్తామని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## మోటార్ సైకిల్ ఫల్టీ

**ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి తీవ్ర గాయాలు**



**కామేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త :**
రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల నిమ్మవాగు శివారులో ఆదివారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కధనం మేరకు ఇలా ఉన్నాయి. ముచ్చర్ల గ్రామానికి చెందిన పర్ష గోపి తల్లాడ మండలం వెంకటగిరి లో బోనాల వేడుకలలో పాల్గొనేందుకు కుటుంబ సభ్యులతో మోటార్ సైకిల్‌పై ఆదివారం వెళ్లుతుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్నితప్పించబోయి అదుపుతప్పి ఫల్టీ కొట్టింది. దీంతో గోపి, అతని భార్య మాధవి, కుమారుడు సందీప్‌లకు గాయాలయ్యాయి. గాయపడిన వారికి కామేపల్లి 108 అంబులెన్స్‌లో ఈఎంటి బొల్లు లింగమూర్తి, పైలెట్ పోతనబోయిన సుధాకర్ రావు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ ప్రచారం

**కామేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో అర్హులైన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ ఆదివారం మైక్ ద్వారా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. తాసిల్దార్ కె.లక్ష్మి సూచన మేరకు సర్పంచ్ కోడెం సులోచన, కార్యదర్శి రవి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ప్రచారం నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన వారు గ్రామంలోని పాఠశాల వద్ద పోలింగ్ బూత్ వద్దకు వెళ్లి నిర్ణీత ఫారం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, బిఎల్‌వో లు పాల్గొన్నారు.

## డివైడర్ను ఢీకొట్టిన మోటార్ సైకిల్

**కామేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త :**



ప్రయాణిస్తున్న మోటర్ సైకిల్ డివైడర్ను ఢీకొనడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం కొత్తలింగాల పెట్రోల్‌బంకు సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కధనం మేరకు ఇలా ఉన్నాయి. ముచ్చర్ల గ్రామంలో ఓ కార్యక్రమానికి వైరాకు చెందిన వల్లపు అనిల్ హాజరై మోటార్ సైకిల్‌లో పెట్రోల్ కొట్టించుకొనుటకు కొత్త లింగాల కోట మైసమ్మ గుడి దగ్గర ఉన్న పెట్రోల్ బంక్‌కు వెళ్తూ బంకు దగ్గర ఉన్న డివైడర్‌ని ఢీకొట్టడం జరిగింది. ఈ సంఘటనలో అనిల్‌కి తీవ్ర గాయాలయ్యాయి. అతనికి కామేపల్లి 108లో ఈఎంటి బొల్లు లింగమూర్తి, పైలెట్ పోతన బోయిన సుధాకర్ రావు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## అయ్యప్పస్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

**సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త**
స్థానిక శబరినగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. దేవాలయ అధ్యక్షులుగా బెలిదె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా భూపతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎలుగూరి రాంబాబు, కోశాధికారిగా బచ్చు శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మారం వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా బూర్ల మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా పోలా రాధాకృష్ణ, పాల్వాయి రవీందర్, మిర్యాల సంపత్‌కుమార్, జటంగి రవి, క్రమశిక్షణ ఇంటర్నల్ ఆడిట్ కమిటీగా మట్టపల్లి రాధాకృష్ణ, ఒరుగంటి సూర్యనారాయణ, శ్రీపాద భాస్కరాచారిలను ఎన్నుకున్నారు.




## ఒక్కరోజు ఉపవాస దీక్ష విజయవంతం

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



భద్రాద్రి ఆరోగ్య మిషన్ వ్యవస్థాపకులు ఆచార్య నరేష్ గురూజీవారు యోగసాధకులకు నిర్వహించిన ఒక్కరోజు ఉపవాస దీక్ష విజయవంతమైన సందర్భంగా ఆచార్య నరేష్ గురూజీకి యోగ సాధకులు ధన్యవాదాములు తెలుపుతూ ఉపవాసం చేయడం వలన కలుగు ప్రయోజనాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజా, దామోదర్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే కంపెనీకి ప్రధానం కోలే దామోదర్‌రావు

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



రైతుల సంక్షేమమే లక్ష్యంగా కెవిఆర్ ఎంటర్‌ప్రైజెస్ ఆర్గానిక్ ఉత్పత్తులతో కంపెనీ ముందుకు సాగుతుందని ఆ కంపెనీ మార్కెటింగ్ మేనేజర్ కోలే దామోదర్ రావు తెలిపారు. ఈ మేరకు కన్నాయిగూడెం గ్రామంలో తోట సతీష్‌కుమార్‌కు చెందిన పత్తి పంటకు వచ్చే తెగుళ్ల నివారణ గురించి అవగాహన కల్పించారు. స్వయంగా మల్టీ కంట్రోల్ తెగుళ్ళ మందును సతీష్‌కు చెందిన ఎకరం పత్తి చేనులో పిచికారి చేశారు. ఈ మందు వలన తెగుళ్లను నివారించవచ్చని, అలాగే పత్తి మొక్కల పెరుగుదల వేగవంతంగా ఉంటుందని దామోదర్‌రావు తెలిపారు. కె.వి.ఆర్ ఎంటర్‌ప్రైజేస్ ఎండి.వెంకటరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, స్థానిక రైతులు తోట సైదులు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సొసైటి చైర్మన్

*నెక్కొండ, ఆగస్టు 27, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన మడత గణేషన తల్లి మడత లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందగా నెక్కొండ సొసైటి చైర్మన్ మారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి మృతిపట్ల ప్రగాడ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు చల్లా చెన్నకేశవరెడ్డి, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, దేవనబోయిన వీరభద్రం, కొణిజేటి బిక్షపతి, రావుల భాస్కర్‌రెడ్డి, ఈదునూరి వెంకటేశ్వర్లు, కారింగుల సురేష్, మల్‌రెడ్డి కోటిరెడ్డి, వనం యాకాంతం, కందిక వీరస్వామి, డోలి రవి, ఈదునూరి రమేష్, కందిక శ్రీనివాస్, ఈదునూరి శ్రీనివాస్, మడత వెంకన్న, కందిక రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీ నుండి ఒకరి సస్పెన్షన్

*చెన్నారావుపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త*

మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన ఒరుగంటి అనిల్ అనే వ్యక్తిని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షులు తప్పెట రాజేందర్ తెలిపారు. కొద్ది రోజుల నుండి అనిల్ అనే వ్యక్తి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. అలాగే ఇటీవల పార్టీ నుండి సస్పెండ్ అయిన వారితో దీక్షలో కూర్చోవడమే కాక పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.

# మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివి

### -సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ, ఎస్సై మధు ప్రసాద్

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



మదర్ థెరిస్సా 113వ జన్మదినం సందర్భంగా మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని బాలింత వార్డులోని నవజాత శిశువులకు ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ, ఎస్ఐ మధు ప్రసాద్, గైనకాలజిస్ట్ నవ్యల చేతుల మీదుగా ఒక్కొక్క నవజాత శిశువుకు రెండు జతలు చొప్పున దుస్తులు 30 మంది బాలింతలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముదిగొండ రామకృష్ణ, ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ.. ఎక్కడో యుగోస్లేవియాలో పుట్టి కలకత్తా మురికివాడలోని అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి మథర్ థెరిస్సా, ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న, మానవసేవే మాధవసేవ అనే నినాదాలతో విశ్వమాతగా ఎదిగిన మహోన్నత వ్యక్తి మదర్ తెరిసా అని అన్నారు. ఈ ఏజెన్సీ ప్రాంతంలో మదర్ థెరిస్సా చేసిన సేవ స్ఫూర్తితో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరువలేనివని సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాగేప మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి, సభ్యులు కోమటిరెడ్డి చైతన్య, లోచన్, జయరాం, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఉద్యోగం సాధించిన తేజేశ్వర్‌రెడ్డి ఘనసన్మానం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*




మండలంలోని మోరంపల్లి బంజర్ గ్రామంకు చెందిన ఎం. కళావతి, తిరిపాలరెడ్డి కుమారుడు తేజేశ్వర్ రెడ్డి ఇటీవల విడుదలైన ఎస్ఐ ఫలితాలలో సివిల్ ఎస్ఐగా ఉద్యోగం సాధించిన సందర్భంగా మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక గ్రామ పెద్దలు, ట్రస్ట్ సభ్యులు సమక్షంలో తేజేశ్వర్ రెడ్డిని ఘనంగా సన్మానించి మెమోంటో, సన్మాన పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బూర్గంపహాడ్ మండల జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, స్థానిక సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ, మండల తహసిల్దార్ రాజారావు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజ్‌కుమార్, ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి హాజరై, మాట్లాడుతూ.. తేజేశ్వర్‌రెడ్డి నాన్నగారు తిరిపాల రెడ్డి తేజేశ్వర్‌రెడ్డి చిన్నతనంలోనే దురదృష్టవశాత్తూ రోడ్డు ప్రమాదంలో మరనించడం ఎంతో బాధాకరమైన విషయం అయినప్పటికీ కళావతి తన మనో ధైర్యాన్ని కోల్పోకుండా ఆమె ఇద్దరూ కుమారులకు ఎలాంటి లోటు రానివ్వకుండా బాగా చదివించి ఈరోజు ఈ స్థాయికి రావడానికి కారణమైన కళావతికి ప్రత్యేక అభినందనలు తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు కఐపు సుబ్బిరామిరెడ్డి, దామోదర్‌రెడ్డి, జెడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండ్రు వెంకటేశ్వర్లు, స్థానిక సొసైటీ డైరెక్టర్ బి.రామ కొండారెడ్డి, పరివర్తన సేవా సమితి అధ్యక్షులు కామిరెడ్డి నాగిరెడ్డి, ట్రస్ట్ వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ దేవత పూజలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలంలోని నాగినేనిప్రోలు గొమ్మూరు కాలనీ గ్రామాలలో గ్రామదేవత అయిన ముత్యాలమ్మత ల్లికి శ్రావణమాసం సందర్భంగా ఆదివారం బోనాలు సమర్పించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పురాతన కాలం నుండి పాత గొమ్మూరులో కొలువై ఉన్న ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి గ్రామస్తులందరూ మేళతాళాలతో బోనాలను మొక్కులను చెల్లించుకున్నారు.



## ముత్యాలమ్మ తల్లి ఆలయం పున: ప్రారంభం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



మండలంలోని ఇరవెండిలో నూతనంగా పునః నిర్మించిన ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం ప్రారంభించారు. తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య ముఖ్యఅతిధిగా హాజరై ఆలయ ప్రారంభం చేశారు. అనంతరం ఆలయ సన్నిధిలో నిర్వహించిన హోమంలో పాల్గొన్నారు. గ్రామప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. ప్రారంభం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్, ఇఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ ఆధ్వర్యంలో చేయూతనందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలను సన్మానించారు. వల్లూరిపల్లి వంశీకృష్ణ విజయ రేణుక దంపతులు, సర్పంచి కోర్సా లక్ష్మి, గ్రామస్థులు మాడపాటి ప్రకాష్, ఇరుగు నరసింహారావు, ఇరుగు వెంకటేశ్వర్లు, కాకకాటి వెంకటేశ్వర్లు, తేలూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మతల్లికి బంగారు కళ్ళు అందజేత

*సారపాక, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ముత్యాలమ్మపేటలో వేంచేసి ఉన్న ముత్యాలమ్మతల్లికి ఉప్పెర్ల అర్చన - జగన్ శ్రీనివాస్ దంపతులు రూ.25వేలు విలువైన బంగారు కళ్ళు అందించారు. రూ.25వేల వ్యయంతో తయారు చేయించిన బంగారు కళ్ళను శ్రావణ ఆదివారం సందర్భంగా ఆలయ బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పెర్ల సీతారాములు, సరస్వతి, ఉప్పెర్ల నవీన్‌కుమార్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా పురుషోత్తమ సురేష్, ఉపాధ్యక్షులుగా ఆవుల రానిల్, అడ్డకట్ల కోటి దుకిరె నవీన్, ప్రధాన కార్యదర్శిగా పొన్నాల ప్రభాకర్, కార్యదర్శులుగా ఏనుగంటి యుగేందర్, పెంతల రాజు, ఆంగోతు శ్రీను, ప్రచారకార్యదర్శిగా ముస్కు రంజిత్, సభ్యులుగా అజ్మీర రాందాస్, కొట్టం రాజ్‌కుమార్, ఈర్ల సాయి, మడపల్లి భాస్కర్, గడ్డి హరీష్‌లను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఎన్నుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, పాల్గొన్నారు.

# అంతర్గత కుమ్ములాటలతో విసిగి పార్టీకి రాజీనామా

## -పదేళ్ళకాలంలో గ్రామానికి నామమాత్రపు నిధులే -రేపు కాంగ్రెస్‌లోకి దెందుకూరు సర్పంచ్‌దంపతులు

మధిర,ఆగస్టు27(ప్రభాతవార్త)

బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలతో విసిగి అవమానాలను ఎదుర్కొలేక ఆపార్టీకి రాజీనామా చేస్తున్నట్లు దెందుకూరు గ్రామ సర్పంచ్ కోటవిజయశాంతి, సొసైటీ ఛైర్మన్ కోటవెంకటకృష్ణ దంపతులు పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలోని వారి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, తాము కాంగ్రెస్‌పార్టీలో ఉన్నసమయంలో సొసైటీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జ్ లింగాలకమల్‌రాజ్ బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారని, తాము అవినీతిపరులమైతే ఎలా పార్టీలో చేర్చుకున్నారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న కాలంలో 9నెలల్లో రూ.3కోట్లతో గ్రామాన్ని



అభివృద్ధి చేసారని, పదేళ్ళకాలంలో దెందుకూరు గ్రామానికి ఇచ్చిన నిధులు కేవలం రూ.53లక్షలే నన్నారు. గ్రామంలో, పార్టీలోనెలకొన్న కుమ్ములాటలతో పాటు తమపట్ల అనుచిత విమర్శలు చేయడం పరిపాటిగా మారినా ఇంఛార్జ్‌గా ఉన్న నాయకుడు సమన్వయం చేయలేదన్నారు. తండ్రిలా తమను గుర్తించి పార్టీలో సముచిత గౌరవాన్ని ఇచ్చిన ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్కను కాదని, లింగాల ఆహ్వానం మేరకు పార్టీలో చేరితే తమకు లభించింది అవినీతి పేరుతో అవమానాలని ఆవేదన వ్యక్తం చేసారు. తాము అవినీతికి పాల్పడినట్లు ఆధారాలు చూపాలని, ఇందుకు తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, ఆధారాలు చూపితే రాజకీయాలనుండి తప్పుకుంటామని, లేకుంటే తమపై ఆరోపనలు, విమర్శలు చేస్తున్న చేసిన నాయకులు రాజకీయాలనుండి వైదొలుగుతారా అని ప్రశ్నించారు. తాము స్వశక్తితో ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామన్నారు. తాము 28న సోమవారం మధిర శాసనసభ్యులు,సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.




### కోటేశ్వరరావుకు ఉత్తమ కళారత్న అవార్డు

ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 26

మండలంలోని చిరునోముల జానపద కళాకారుడు చాపలమడుగు కోటేశ్వరరావుకు ఉత్తమ కళారత్న అవార్డును ఆదివారం అందుకున్నారు. హన్మకొండలోని మథర్ థెరిస్సా ఫౌండేషన్ వారి సంగీత, సాహిత్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎంఎల్ఎ, చీఫ్‌విప్ వినయ్ భాస్కర్ ఈ అవార్డును కోటేశ్వరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మథర్ థెరిస్సా ఫౌండేషన్ చైర్మెన్ మోతవ చిరంజీవి, బలగం సినిమా బాబు, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.అవార్డుకు తనను ఎంపిక చేసినందుకు కోటేశ్వరరావు మథర్ థెరిస్సా ఫౌండేషన్ అధ్యక్షులు చిరంజీవికి కృతజ్ఞతలు తెలిపారు.

### సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 26

మండలంలోని తూటికుంట్ల గ్రామంలో ఎస్‌సి కాలనీలో ఎంపీటీసీ నిధుల నుంచి మంజూరైన సిసి రోడ్డుకు ఎంపిటిసి కంకణాల సౌభాగ్యం ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట నర్సమ్మ, వైస్ సర్పంచ్ తుళ్లూరు కొండలరావు, మాజీ ఎంపిపి తుళ్లూరు రమేష్, వార్డు సభ్యులు పసుపులేటి బాలరాజు, దుంపల దయావతి, పాపినేని కృష్ణ, సొసైటీ డైరెక్టర్ దుంపల మార్తమ్మ, కాంగ్రెస్ నాయకులు వేమూరి ప్రసాద్, టిడిపి నాయకులు పాపినేని వెంకటయ్య, సిపిఎం నాయకులు పాపినేని అప్పారావు, వెంకట్రావు, కంచర్ల కృష్ణ, కంకణాల గోపాలరావు, కోలేటి నరేష్, కంచర చిన్నప్ప, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### నేడు మండలంలో 'భట్టి' పొంగులేటి పర్యటన

మధిర,ఆగస్టు27(ప్రభాతవార్త)



మధిర శాసనసభ్యులు సిఎల్‌పి నేత మల్లుభట్టివిక్రమార్క, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎన్నికలకమిటి కో-కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మధిరలో పర్యటించనున్నారు. మండల పరిధిలోని దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌నందు జరుగనున్న కాంగ్రెస్‌పార్టీ బహిరంగసభలో వారు పాల్గొననున్నారు. ఈకార్యక్రమంలో దెందుకూరు గ్రామసర్పంచ్, సొసైటీఛైర్మన్ దంపతులు కోటవిజయశాంతి,వెంకటకృష్ణలతో పాటు మధిర,బోనకల్,ఎర్రుపాలెం మండలాలనుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈకార్యక్రమంలో భాగంగా మధిర మండల పరిధిలోని ఆత్కూరు జంక్షన్‌నుండి భారీ ఎత్తున కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు, పొంగులేటిశ్రీనివాసరెడ్డి అనుచర నాయకులు,కార్యకర్తలు మోటార్‌సైకిల్‌ర్యాలీతో నాయకులకు స్వాగతం పలుకనున్నట్లు తెలిపారు.

### నేడు మైనార్టీ చెక్కుల పంపిణీ

మధిర,ఆగస్టు27(ప్రభాతవార్త)

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మైనార్టీ వర్గాలకు ఆర్థిక చేయూత (మైనార్టీబంధు) కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం మధ్యాహ్నం 4.గం.లకు ఎంపిడివో కార్యాలయం లో నిర్వహించనున్నట్లు ఎంపిడివో సిలార్‌సాహెబ్ తెలిపారు. మధిరనియోజకవర్గ పరిధిలోని లబ్దిదారులకు ఈచెక్కులను అందచేయనున్నారని, ఈకార్యక్రమానికి మధిర ఎమ్మెల్యే,సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క,జడ్పిఛైర్మన్ లింగాలకమల్ రాజ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు.

### చేవేళ్ళలో సభకు తరలివెళ్ళిన కాంగ్రెస్ నాయకులు



కామేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:

కామేపల్లి మండల కాంగ్రెస్ నేతలు జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, మండల నాయకులు నల్లమోతు రవి, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆలోత్ మోహన్ చేవేళ్ళలో జరిగిన జన గర్జన సభకు తరలివెళ్లారు. గిరిజనుల జీవితాలను మార్చడానికి కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే బృహత్తరమైన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌ను అశేష జనవాహిని నడుమ చేవెళ్ళ గడ్డపై ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి,జనగర్జన సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లోని అంశాలు పేదల జీవితాలకు సమున్నత స్థానానికి చేర్చే విధంగా ఉండడం పై ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

### టిఎస్ఎస్‌డబ్ల్యు బాలికల గురుకులంలో ఇంటర్ అడ్మిషన్‌లు

#### 28 వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆఖరి అవకాశం

ములుగు, ఆగస్టు 27, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలోని తెలంగాణ సాంఘీక సం క్షేమ బాలికల గురుకుల కాలేజీలో ఇంటర్మీడియోట్ అడ్మిషన్‌లకు అఖరి తేదీ ఈ నెల 28 గా ప్రిన్సిపాల్ ఐ. శారద తెలిపారు. ఈ నెల 28 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆఖరి అవకాశం అని ఆమె పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో సీట్లకు గాను స్పాట్ అడ్మిషన్‌లు ఉంటాయని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన రెగ్యులర్ మరియు సప్లిమెంటరీ విద్యార్థులు అర్హులని, విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరుకావాలని ఆమె తెలిపారు.

### విద్యార్థులకు టై, బెల్టులు, పుస్తకాలు పంపిణీ



వెంకటాపూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త :

మండలంలోని నర్సాపూర్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు డా. సముద్రాల శ్రీనివాసాచార్యులు విద్యార్థులకు తన స్వంత ఖర్చులతో టై, బెల్టులు, ఐడెంటీ కార్డులు అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు. ఎంతో వృత్తి నిబద్ధత కలిగి తెలుగులో విద్యార్థులకు వినూత్నరీతిలో బోధన చేస్తారు. గత కొన్నేళ్లుగా ములుగు ప్రాంతంలో ఆయన వివిధ పాఠశాలల్లో పనిచేసి ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారు. నిరుపేదల విద్యార్థులకు సహాయసహకారాలు అందించడంతో పాటు పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో నర్సాపూర్ పాఠశాలలో విద్యార్థులకు తనవంతు సహాయం అదించడం హర్షణీయం. ప్రధానోపాధ్యాయురాలు ఠాకూర్ మంజుల మాట్లాడుతూ ఎంతో ఉన్నతమైన ఆలోచనతో తన స్వంత డబ్బులతో పాఠశాలలోని విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డులు అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పేద విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఉపాధ్యాయులు శ్రీనివాసాచార్యులను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర మధుసూదన్, విమల, మెరుగు యాకయ్య, బండారి జగదీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### ములుగు వినియోగదారుల సమాచారకేంద్రం సభ్యులుగా మల్లయ్య

ములుగు, ఆగస్టు 27, ప్రభాతవార్త :

జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు చల్లగురుగుల మల్లయ్య ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ తెలంగాణ కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ రాష్ట్ర కమిటీ ఎన్నికలు క్యాట్కో చైర్మన్ వేముల గౌరీ శంకర్ రావు ఆధ్వర్యంలో జరిగినవి. మల్లయ్య రెండు సంవత్సరాలు పాటు ఈ పదవీ బాధ్యతలు నిర్వహించడం జరుగుతుంది.

### బిఆర్ఎస్‌కు భారీ షాక్- కాంగ్రెస్‌లోకి చేరికల పర్వం

ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 26

మండలంలో కాంగ్రెస్‌లోకి చేరికల పర్వం మొదలైంది. బిఆర్ఎస్‌కు షాక్ ఇస్తూ ఆ పార్టీ సర్పంచులు, ఎంపిటిసిలు సోమవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. మధిర నియోజక వర్గంలో ఎంఎల్ఎ, సిఎల్‌పి నాయకుల మల్లు భట్టి విక్రమార్క, టిపిసిసి కో ప్రచార కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షులు గాలి పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు సర్పంచులు, ఒక ఎంపిటిసి, జిల్లా ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరనున్నారు. సోమవారం బోనకల్ క్రాస్ రోడ్డు నుంచి బైకులు, కార్లతో భారీ ర్యాలీగా మధిర చేరుకోనున్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు ఈ విషయం తెలిజేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. మధిర, ఎర్రుపాలెం మండలాలనుంచి భారీగా చేరికలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సుధీర్ బాబు, సర్పంచులు మందడపు తిరుమలరావు, భూక్యా సైదా నాయక్, చిలక వెంకటేశ్వర్లు, ఎంపిటిసి చంద్ర శ్రీలక్ష్మి, కిరణ్, జిల్లా నాయకులు ఉమ్మినేని కృష్ణ, తోటకూరి వెంకటేశ్వర్లు, బీరెల్లి కృష్ణప్ప, నల్లమోతు సత్యనారాయణ, భూక్యా భద్రు తదితరులు పాల్గొన్నారు.

### పైడిపల్లి కిశోర్ కుమార్ యువసేన స్టిక్కర్లు ఆవిష్కరణ

ప్రభాతవార్త బోనకల్ ఆగస్టు 26

ప్రజా నాయకుడు పైడిపల్లి కిశోర్ కుమార్ యువసేన స్టిక్కర్లును కలకోట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగం రాజేశ్ (ప్రభు) ఆవిష్కరించారు. ఆదివారం మాలపల్లి కమ్యూనిటీ హాల్ దగ్గర విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తన సొంతఖర్చులతో స్టిక్కర్లను వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బందెల ముతనతయ్య, యూత్ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మం తరలివెళ్లిన బిజెపి నాయకులు

తిరుమలగిరి 27 ప్రభాతవార్త

బిజెపి తలపెట్టిన రైతు గోస-బిజెపి భరోసా ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు బిజెపి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వస్తున్న భారీ బహిరంగ సభకు తిరుమలగిరి మండలం నుండి బిజెపి నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు చిరబోయిన హనుమంతు మాట్లాడుతూ బిజెపి సర్కారు అందిస్తున్న అభివృద్ధి ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ ఆదివారం జరిగే బహిరంగ సభ ద్వారా రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండ సోమయ్య, సుభాష్‌రెడ్డి, మల్లయ్య, సోమయ్య, బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.




## అధిక శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు

పాల్వంచ, ఆగస్టు 27 - ప్రభాతవార్త:



40 సంవత్సరాల తర్వాత అధిక శ్రావణం వచ్చిన తర్వాత వచ్చిన శ్రావణమాసంలో రెండవ ఆదివారం పాల్వంచ పట్టణం అన్ని విధాలుగా మంచిగా ఉండాలని పాల్వంచ తిరుప్పావై గ్రూపు మహిళ భక్తులు జిల్లా ఇలవేల్పు పెద్దమ్మ తల్లి అమ్మవారికి ఒడిబియ్యం నింపుట అనే సారె కార్యక్రమాన్ని సీతారామాలయ మాజీ ధర్మకర్త చలువాది ప్రకాష్, తిరుప్పావై గ్రూప్ అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణంలో ప్రదర్శన చేశారు. ఆలయ ఈవో రజనీకుమారి, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ మహిపతి రామలింగం సమక్షంలో అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల రోజాలక్ష్మీ, చలువాది రాజ్యలక్ష్మీ, కోలాటం శ్రీలక్ష్మీ, తాటికొండ స్వప్న, వంకధార ఇందిరా, జులూరి మణి తదితరులు పాల్గొన్నారు.

## ఎవరెన్ని కుయుక్తులు చేసినా బీఎస్పీ గెలుపు ఖాయం

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

పాల్వంచ, ఆగస్టు 27 - ప్రభాతవార్త:



ఎవరు ఎన్ని కుయుక్తులు చేసినా త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజక వర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రతీ ఆదివారం నిర్వహించే జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా కోళ్లపూడి ప్రవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని వెంకటేశ్వరహిల్స్ కాలనీ, వనమా కాలనీ, ప్రభుత్వ ఆస్పత్రి వదనద, గాంధీనగర్, జగ్గుతండా తదితర ప్రాంతాల్లో కామేష్ జెండాను ఎగురవేసి మాట్లాడారు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా ప్రజలకు గుర్తుకు వచ్చేది బీఎస్పీ అని అన్నారు. ప్రజలకు ప్రజా సమస్యలను పట్టించుకోని అధికార పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. అధికార పార్టీలో అంతర్గతంగా పంచాయతీ ఉందని, సుప్రీంకోర్టు తీర్పు ఇంకా పెండింగ్‌లో ఉందని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నా తరుణంలో ప్రతీ ఒక్కరూ ప్రజా సేవ అంటూ వస్తారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి రమణి, నాగుల రవికుమార్, కేతిని కుమారి, యర్రంశెట్టి రాజేశ్వరి, ఏడెల్లి మార్తమ్మ, అనీల్, భానుమతిలు పాల్గొన్నారు.



# 'గడల' సేవలు మరువలేనివి

**- జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా కార్పొరేట్ వైద్యం**

**- నిరుపేదలను ఆదుకుంటున్న హెల్త్ డైరెక్టర్**

పాల్వంచ, ఆగస్టు 27 - ప్రభాతవార్త:

పాల్వంచ మండలం సోములగూడెం గ్రామానికి చెందిన పెద్దనేటి లక్ష్మయ్య టీవీఎస్ ఎక్సెల్‌పై తన భార్యతో కలిసి



సోములగూడెంలోని తన ఇంటికి వెళ్తుంగా భిక్కుతండా వద్ద ఎదురుగా ఒక వ్యకినత బైక్‌పై వచ్చి యాక్సిడెంట్ చేశాడు. ఈ యాక్సిడెంట్‌లో పెద్దనేని లక్ష్మయ్య మోకాలు విరిగింది. పెద్దనేటి



లక్ష్మయ్య బందువులు వెంటనే పాల్వంచలోని డాక్టర్ సురేష్ పాండ్య హాస్పిటల్‌కు తరలించగా ఆయన ప్రథమ చికిత్స చేసి అతనికి వెంటనే ఆపరేషన్ చేయాలని లేకపోతే కాలు తీసివేయాల్సి వస్తుందని చెప్పారు. ఈ ఆపరేషన్ ఖమ్మం లేదా హైదరాబాద్ ఆస్పత్రుల్లో చేయించాలని చాలా డబ్బులు ఖర్చు అవుతాయని, ఇక్కడ చేయడం కుదరదు అని చెప్పడంతో నిరుపేద అయినటువంటి పెద్దినేటి లక్ష్మయ్య రోజువారి కూలీ పని చేస్తేనే వారి కుటుంబానికి జీవనాధారం కావడంతో ఈ ఆపరేషన్‌కు అన్ని డబ్బులు పెట్టలేని పరిస్థితుల్లో ఉండటంతో అక్కడికి వెళ్లనటువంటి సోములగూడెం ఎంపీటీసీ మద్దుల వీరమోహన్‌రావు ఈ విషయాన్ని పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ ఉపాధ్యక్షుడు, జీఎస్ఆర్ ట్రస్టు మెంబర్ కాంపెల్లి కనకేష్ పటేల్‌కు, పెద్దమ్మతల్లి ఆలయ ధర్మకర్త చింతా నాగరాజుకు తెలిపారు. వెంటనే వారు అక్కడికి చేరుకొని డాక్టర్ సురేష్‌పాడ్యతో మాట్లాడారు. అక్కడి నుంచి కాంపెల్లి కనకేష్‌పటేల్ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావుకు ఫోన్‌లో మాట్లాడి విషయం వివరించగా ఆయన వెంటనే స్పందించి హైదరాబాద్ తీసుకురమ్మని వివరించారు. ఆ పేషెంట్ అంతదూరం ప్రయాణం చేయలేడని చెప్పడంతో పేషెంట్‌ని ఖమ్మం పంపించగా డాక్టర్ గడల శ్రీనివాసరావు సుజన్ హాస్పిటల్ డాక్టర్ ప్రసాద్‌తో మాట్లాడి పెద్దినేని లక్ష్మయ్య కాలుకు ఆపరేషన్ చేయించారు. తాము యాక్సిడెంట్ అయిన విషయాన్ని తెలియజేయడంతో వెంటనే స్పందించి పెద్దినేటి లక్ష్మయ్య కాలికి ఆపరేషన్ చేయించినటువంటి తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావుకు, సహకరించిన పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్, పెద్దమ్మతల్లి దేవాలయ ధర్మకర్త చింతా నాగరాజు, సోములగూడెం ఎంపీటీసీ మద్దుల వీరమోహన్‌రావు పెద్దినేటి లక్ష్మయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణిలో ప్రోగ్రామర్ ట్రైనీ (ఐటీ) ఈ1 గ్రేడ్ పోస్టుల భర్తీకి రాత పరీక్ష

కొత్తగూడెం, ఆగస్టు 27 - ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న ప్రోగ్రామర్ ట్రైనీ (ఐటీ) ఈ1 గ్రేడ్ పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. మొత్తం 4 ఖాళీలకు గాను 532 మందికి హాల్ టిక్కెట్లు జారీ చేయగా 477 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో సీసీ కెమెరాల నిఘా మధ్య నిర్వహించడం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జీఎం పర్సనల్ కే.బసవయ్య పర్యవేక్షణలో జరిగింది. ఈ పరీక్ష పూర్తిగా మెరిట్‌పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్‌సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. జీఎం విజిలెన్స్ ప్రసాదరావు, జీఎం సెక్యూరిటీ బీఆర్ దీక్షితులు, జీఎం ఐటీ రాంకుమార్ రావు, చీఫ్ సెక్యూరిటీ శశిధర్‌రాజు, డీజీఎం పర్సనల్‌లు ధన్‌పాల్ శ్రీనివాస్, వేణుగోపాలరావు, విజిలెన్స్ ఆఫీసర్లు రాజేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీటీచర్ల సంబురాలు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 27 - ప్రభాతవార్త:



మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా గుర్తించినందుకు జిల్లా మినీ అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ బీఆర్ టీయూ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కొల్లు పద్మ పాల్గొని కేక్ కట్ చేశారు. అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లావుడ్యా పూర్ణ, రూప్లా నాయక్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

కొత్తగూడెం, ఆగస్టు 27 - ప్రభాతవార్త:

ఈ నెల 28వ తేదీన సోమవారం నాడు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశ్యాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని అన్నారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభం అవుతుందని అన్నారు.

# వైరా టిక్కెట్ రాలేదని బాధ లేదు

**- మదన్‌లాల్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలి**

**- వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్**

జూలూరుపాడు, ఆగస్టు 27 - ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ అధినాయకుడు కేసీఆర్ తీసుకునే నిర్ణయాలే ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులకు శిరోధార్యం అని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్



పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. వైరా నియోజకవర్గ టిక్కెట్ తనకు రాలేదని బాధ లేదని, సీఎం కేసీఆర్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన మదన్‌లాల్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులతో కలిసి శక్తివంతం లేకుండా కృషి చేస్తానని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తానని, పదవులు శాశ్వతం కాదని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజల్లో నిత్యం ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే వారు ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు, ఎంపీపీ లావుడ్యా సోనీ, జెడ్పీటీసీ భూక్యా కళావతి, ఎల్లంకి సత్యనారాయణ, కొడుమూరి కోటేశ్వరరావు, వేల్పుల నరసింహారావు, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అష్టదిగ్బంధనంలో కాంగ్రెస్

**- అయోమయంలో కార్యకర్తలు**
**- అదిష్టానం అంటించుకోకపోతే అందుకు మూల్యం చెల్లించక తప్పదంటున్న విశ్లేషకులు**



చంద్రుగొండ, ఆగష్టు 27 - ప్రభాతవార్త:
చంద్రుగొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ అష్టదిగ్బంధనం అయి ఆ పార్టీ కార్యకర్తలను అయోమయంలోకి నెట్టేసింది. మనకు తూర్పు పడమర ఉత్తర దక్షిణం నాలుగు దిక్కులుగా మండలంలో కాంగ్రెస్ పార్టీ నాలుగు గ్రూపులుగా విడిపోయి వేరువేరు కార్యక్రమాలు ప్రెస్‌మీట్‌లు ఏర్పాటు చేసి ఎవరి డబ్బా వాళ్లే కొట్టుకుంటూ ఆఖరికి చంద్రుగొండ మండల అధ్యక్షుడు ఎవరు అని కార్యకర్తలు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేని స్థితిలో మండలంలో కాంగ్రెస్ పార్టీ గ్రూపులుగా రోజురోజుకు కొందరు సీనియర్ నాయకులు గ్రూపుల్ని ప్రోత్సహిస్తూ తమ నాయకుడు వసేనతనే కార్యక్రమంలో పాల్గొనడం ఆ తర్వాత సంబంధం లేనట్లు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ మా నాయకుడే ఎమ్మెల్యే సీటు వస్తుందంటూ ఒకరి తర్వాత మరొకరు మండలంలోని గ్రామాల్లో కార్యక్రమాలు చేపడుతూ వరుస ప్రెస్‌మీట్‌లు ఏర్పాటు చేసి ప్రభుత్వంపై విరుచుకుపడుతూ పబ్బం గడుపుతూ ఫోటోలకు ఫోజులిస్తూ మండలంలో ఆపై గ్రామాల్లో కార్యక్రమాలు చేపడుతున్నారు. మండలంలో కాంగ్రెస్‌లో గ్రూప్ రాజకీయాలను చూస్తున్న అధికార పార్టీ నాయకులు ఈసారి కూడా అధికార పార్టీ నుంచి మెచ్చ నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా గెలుపు నల్లేరు మీద నడక లాంటిదే అంటూ నవాల్ చేస్తున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా టిక్కెట్‌కోసం నలుగురు ఆశావహులు ఉన్నారు. ఒక వర్గానికి చెందిన సున్నం నాగమణి ములకలపల్లి జెడ్పీటీసీగా గత 20 సంవత్సరాలపైగా పార్టీని నమ్ముకొని ఉన్నారు. ఈ సారి ఖచ్చితంగా టిక్కెట్ ఇస్తారు అంటూ ప్రకటన చేస్తున్నారు. మరొకరు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అధికార పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరి ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా టిక్కెట్ కోసం ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది. అదే విధంగా మరొకరు వమిళ ఒగ్గిల పూజ గత కొన్ని నెలల నుంచి నియోజకవర్గంలో రాత్రింబవళ్లు అని తేడా లేకుండా గ్రామాల్లో వెళ్లి తమ సమస్యలు తెలుసుకొని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తారని ఆశిస్తున్న అంటూ ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు., గతకొన్ని వారాల క్రితం అధికార పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు జారె ఆదినారాయణ అశ్వారావుపేట సీటు కన్ఫామ్ చేసుకొని పార్టీలో చేరినట్లు వార్తలు వస్తున్నాయి. ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా ఎమ్మెల్యేగా ఆదినారాయణ కాకముందే కార్యకర్తలతో ఫోన్లకు స్పందించకపోవడం లేదంటే నిజంగా ఆదినారాయణకు అధికారం వస్తే అందరికీ అందుబాటులో ఉంటాడో లేదో తెలియదంటూ వారి కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. వరుస ప్రెస్‌మీట్‌లో భాగంగా ఆదివారం చంద్రుగొండలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టీపీసీసీ మెంబర్ సున్నం నాగమణి మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు దళితబందు, బీసీబందు ఈ బందు ఆ బందు అంటూ అందిన కాడికి దండుకుంటున్నారని, పూర్తిగా బంద్ అయ్యే రోజు దగ్గరల్లోనే ఉందని ఖచ్చితంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి రాబోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంగతి పక్కన పెడితే అసలు మండలంలో కాంగ్రెస్ నాలుగు గ్రూపులుగా విడిపోయి ఎవరి నాయకుడితో వారే ప్రచారాలు చేస్తున్నారు అని అడిగిన విలేఖరి ప్రశ్నకు నాలుగు గ్రూపులు ఉన్న మాట వాస్తవమే అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా సీట్ కోసం నలుగురు ఆశావహులు ఉన్నారు. అందులో ఎవరు ప్రయత్నాలు వారు చేస్తున్నారు. దానిలో నేను ఉన్న గత 20 ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పార్టీ సిద్ధాంతాలతో ముందుకు వెళ్తున్నా ఖచ్చితంగా ఈసారి నాకే సీటు వస్తుందని ఆశిస్తున్నా అన్నారు. అయినా అధిష్టానం ఎవరికి టిక్కెట్ ఇచ్చినా ఆ అభ్యర్థి గెలుపు కోసం అందరం పనిచేస్తామని అన్నారు.




## అంబేద్కర్‌కాలనీలో బోనాల జాతర

చంద్రుగొండ, ఆగష్టు 27 - ప్రభాతవార్త:



మండలంలోని అంబేద్కర్‌కాలనీ ముత్యాలమ్మ గుడి వద్ద గ్రామస్తులందరూ అంగరంగ వైభవంగా బోనాల జాతరను ఆదివారం నిర్వహించారు. అమ్మవారికి కోళ్లు, యాటపోతులు బోనాలతోటి నైవేద్యం సమర్పించారు. చంద్రుగొండ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి పాల్గొని గుడి చుట్టు వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ ఎలమందల నరసింహారావు, మాజీ ఎంపీటీసీ బడుగు వెంకటేశ్వర్లు, మాజీ వార్డు మెంబర్ పిల్లి సుజాత, కాంగ్రెస్ మహిళా నాయకురాలు కృష్ణవేణి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, ఎలమందూరు సీతయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల మృతికి టీబీజీకేఎస్ సంతాపం

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 27 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీకేవోసీలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్ గుండాల ప్రభాకర్, పీవీకే5లో పనిచేస్తున్న ఫ్యాన్ ఆపరేటర్ నర్సయ్య గుండెపోటుతో మరణించారు. వారి మరణవార్త తెలుసుకున్న టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ వారివారిఇళ్లకు వెళ్లి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సెంట్రల్ కమిటీ మెంబర్ మురాద్, జీఎంస్ట్రక్చర్‌నడ మెంబర్ జోసెఫ్, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, రాంసింగ్, అశోక్, తాతారావు, జాడి ప్రసాద్, మందా రవికుమార్, శ్రీనివాస్, వల్లాల రాయలింగు, గురుస్వామి, రాంచందర్, రామారావు, డాంగే, భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బోనమెత్తిన కోనేరు

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 27 - ప్రభాతవార్త:
కొత్తగూడెంలో జరిగిన శ్రీమహంకాళి అమ్మవారి బోనాల జాతరలో కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొన్నారు. అమ్మవారికి బోనమెత్తి సమర్పించారు. బోనాల జాతరలో పాల్గొన్న మహిళలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలను చల్లంగా చూడాలంటూ అమ్మవారికి మొక్కుకున్నారు.



# మనుబోతుల గోపి ధన్యజీవి : సాబీర్‌పాషా

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 27 - ప్రభాతవార్త:
మనుబోతుల గోపి ధన్యజీవి అని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. కేసీవోపీ క్లబ్‌లో ఆదివారం అమరజీవి యూనియన్ కొమరయ్య కుమారుడు మనుబోతుల గోపి సంతాపసభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంతాప సభలో వివిధ పార్టీల నేతలు కంచర్ల చంద్రశేఖర్, కోనేరు చిన్ని, మచ్చ శ్రీనివాసరావులతో కలిసి ఆయన మాట్లాడుతూ... కార్మికవర్గ సోషలిస్టు సిద్ధాంతాల కోసం పోరాడిన కొమరయ్య తనయుడుగా మనుబోతుల గోపి తండ్రి



అడుగుజాడల్లో నడుస్తూ అనక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ధన్యజీవి అని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంతాపసభలో దుర్గారాశి వెంకన్న, వై.శ్రీనివాస్‌రెడినడ, కోటం రాజు, చంద్రగిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# దళితులు (పంచముల) ఐక్యతే అభివృద్ధికి సోపానం

చంద్రుగొండ, ఆగష్టు 27 - ప్రభాతవార్త:
హరిజనులు దేవుని బిడ్డలుగా, దళితులు దండించబడిన వారుగా, అస్పృశ్యులు అంటరానివారుగా, పంచములు ఊరిబయట ఉండే వారిగా అనేక రకాలైన పేర్లతో పిలవబడుతున్న ఏకైక కులం చరిత్రలో ఇదేనేమో... పనిలో గనిలో మండే కొలిమిలో అత్యంత ఎత్తులో తన ప్రాణాలను లెక్క చేయక శ్రమనే జీవనాధారం చేసుకొని జీవించే మంచి మనసున్న మంచితనం ఉన్న జాతి షెడ్యూల్డ్ కులాలు మాత్రమే అని సామాజిక వేత్తన రాయిరాజా తెలిపారు. స్వాతంత్ర్యం రాకముందు రోజుల్లో రాజుల సైన్యంలో సైనికులుగా అధికారులుగా రాజ్యాన్ని కాపాడిన మల్ల యుద్ధం నేర్పరులుగా ఈ వర్గానికి చరిత్ర ఉందని, స్వాతంత్ర్యం వచ్చాక దేశ సరిహద్దుల్లో సైనికులుగా ఇటు గ్రామస్థాయిలో వనయవసాయ కూలీలుగా అటు చిన్నా చితక పరిశ్రమల్లో కూలీలుగా అనేక వంచనలకు హేళనకు



ఆత్మగౌరవం ఆత్మస్థైర్యం దెబ్బతీసిన సందర్భం కూడా లేకపోలేదని, ఎన్నోసార్లు చెప్పులు కేట్టే కాడ, డప్పులు కొట్టేకాడ, కట్టే వేసే కాడ, చులకనగా చూసే సమాజం ఈ జాతికి ఉందని, గ్రామాల్లో భాగస్వాముల దగ్గర ఆర్థిక అవసరాల కోసం తెల్లవారు జామున రైతు ఇంటికి పనికి వెళేనత పొద్దుపోయి పది గంటల వరకు ఇంటికి వచ్చే సందర్భం లేకపో లేదని అన్నారు. ఇలా అన్ని విధా లుగా నిరాదరణకు గురవు తున్న ప్రజలందరూ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దళిత జనాభా దామాషా ప్రకారం అధిక సీట్లు కేటాయింపు కొనసాగే వరకు గొంతెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు.

# నెల వారి వసూల్ రాజా

**ఫెర్టిలైజర్ షాపులతో కుమ్మక్కై దండుకుంటున్న దుస్థితి**
**జేబులు నింపితేనే అనుమతులు.. లేదంటే బెదిరింపులు**
**నెలవారీగా ముడుపులు చెల్లించాల్సిందంటు హుకుం**
**నూతన షాపు అనుమతికి తొంబై వేలు డిమాండ్ చేసిన అధికారులు**
**చోద్యం చూస్తున్న జిల్లా అధికార యంత్రాంగం**



చింతకాని, ఆగస్టు 27, ప్రభాతవార్త ః ఆయన ఒక ప్రభుత్వ ఉద్యోగి నెల వచ్చేసరికి తన ఖాతాలో వేలకు వేలు జీతం జమవుతాయి. అయినా జీతం సరిపోవడం లేదేమో తెలియదు గాని వక్ర మార్గంలో నెలవారి వసూళ్ల మత్తులో జోగుతున్న పరిస్థితులు దాపురించాయి. అక్రమంగా ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా రైతులకు పురుగుమందులు, ఎరువులు పలు రకాల విత్తనాలను అమ్ముతున్నా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవలసిన సదరు అధికారి వారితోనే చేతులు కలిపితే ఇంకేముంది.. అందిన కాడికి దోచుకొని.. జేబులు నింపుకోవడమే పరిపాటిగా మారిందనడంలో సందేహం లేదనిపిస్తుంది.. మండలంలోని ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, విత్తనాల షాపులను తనిఖీలు చేపట్టవలసిన అధికారి ఆ షాపుల యాజమాన్యాలతో నెల నెలా బేరాలు చేసుకొని వారి నుంచి ముడుపులు తీసుకుంటుంటే ఎదురు బెదురు లేకుండా ఇష్టానుసార రీతిగా పురుగుమందుల దుకాణాదారులు అమ్మకాలు చేసుకుంటూ రైతుల నడ్డి విరుస్తున్నారు. ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించి సరైన ధరలకే రైతులకు పురుగుమందులు ఎరువులు అందించే విధంగా చొరవ చూపి ఎటువంటి కల్తీకి తావు లేకుండా చూడ వలసిన అధికారులే చీకటి రహస్య ఒప్పందాలకు పాల్పడుతుంటే వారి బరితెగింపు ఎంత ఏ స్థాయికి చేరిందో పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఖరీఫ్, రబి సీజన్లకు రైతులకు పలు రకాల పంటలపై సమగ్ర సమాచార అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు సలహాలు సూచనలు ఇస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండవలసిన వ్యవసాయ శాఖ అధికారులు మండలంలో ఉన్నారో లేదో తెలియని దుస్థితి ఏర్పడింది రైతులకు అందుబాటులో లేకుండా ఉండటమే కాకుండా తుతు మంత్రంగా చేతులు దులుపుకుంటున్నారు రైతన్నల అభివృద్ధికి దోహదపడవలసిన వారే వక్రమార్గంలో రైతులను మోసం చేస్తున్న పట్టించుకోవటం లేదని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో రైతులు వేసే పంటలపై అవగాహన లేకపోవడం వలన ఇటీవల కేసీఆర్ ప్రకటించిన పంట నష్టపరిహారం సగానికి పైగా రైతులు అందకపోవటం జరిగిందని రైతులు తీవ్ర ఆ మనస్థాపన గురవుతున్నారు కనీసం క్షేత్రస్థాయిలో రైతులు ఏ ఏ పంటలు వేశారో కూడా ఆన్లైన్ చేయలేనటువంటి దస్థితిలో వ్యవసాయ శాఖ అధికారులు మండలంలో ఉండటం ఈ దుర్భర పరిస్థితికి తావిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గద్దించేవాడు మన జేబులో ఉంటే ఇంకేముంది మనకు ఎదురేలేదు బెదిరే లేదని రీతిలో ఇదే అదునుగా భావించిన షాప్ యజమానులు ఇష్టం వచ్చిన రీతిగా పురుగు మందులు ఎరువులు విత్తనాలను అధికమైన రేట్లకు అమ్ముకుంటున్నారని కనీసం బిల్లులు కూడా ఇవ్వటం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇది ఇలా ఉండగా కొత్త షాపులో నిర్మించుకోవాలంటే కచ్చితంగా సదరు అధికారి 90 వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నదని నెలలు తరబడి అయన చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనుమతులు ఇవ్వడం లేదని వారు తెలిపారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నెలవారి మామూలు మత్తులో జోగుతున్న వ్యవసాయ శాఖ అధికారులపై కొరడాదారులుపించి రైతులకు న్యాయం జరిగేలా సరసమైన ధరలకే ఎరువులు అందించేందుకు సహకరించాలని పలువురు కోరుతున్నారు.



## ఓటర్ నమోదుపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27 ః మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జడ్పీ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్‌లోని 103,104 పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండటం సామాజిక బాధ్యత అని లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గాజుల పూర్ణచందర్‌రావు, షేక్ మీరాహుస్సేన్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు భాగ్యలక్ష్మీ, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**మణుగూరు పట్టణంలో...**

మణుగూరు పట్టణంలో ఓటర్ నమోదుపై ఆదివారం పోలింగ్ కేంద్రాల్లో అవగాహన కల్పించారు. ఆయా కేంద్రాల్లో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని బీఎల్‌వోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా యువత చేరికలు



భద్రాచలం ప్రభాతవార్త: భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో భద్రాచలంలోని వివిధ పార్టీల నుంచి యువత భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. యూత్ కాంగ్రెస్ నాయకులు బలబద్ధి మణికంఠ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా యువకులు చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న యువకులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, బొలిసు నాగ సతీష్‌లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, ఈ పిట్టల దొర కేసీఆర్ మాటలను నమ్మటానికి ప్రజలు సిద్ధంగా లేరని, ఎంతోమంది విద్యార్థుల ఆత్మబలిదానాలను చూసి తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే, మాయమాటలతో గద్దెనెక్కిన కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజానీకం విసిగిపోయింది అన్నారు. ఈ కార్యక్రమంలో పులిగుండాల సర్పంచ్ సోడే చలపతి, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరెల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, సరెళ్ళ వెంకటేష్, మణికంఠ, శ్యామ్, నాగరాజు అరవింద్, సురేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి, కళ్యాణి, రూప, మద్దేటి జయ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ దొందు దొందే : నాగా సీతారాములు

చుంచుపల్లి, ఆగస్టు 27 – ప్రభాతవార్త: ఖమ్మంలో జరిగే బీజేపీ అమీత్‌షా మీటింగ్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సులు పంపడం సిగ్గుచేటని, బీజేపీ బీఆర్ఎస్ దొందు దొందే అని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు అన్నారు. మండలంలోని విద్యానగర్ పంచాయతీలో పొంగులేటి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకే తాను గుడ్డలని ఆరోపించారు. వీరిద్దరు అందరి ముందు కుస్తీ తెరవెనుక దోస్తీ అన్నట్లు ఉంటున్నారని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన జనగర్జన సభకు బస్సులు కావాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరితే ఆర్టీసీ బస్సులు ఇవ్వకుండా సభను అడ్డుకోవాలని చూసిన బీఆర్ఎస్ ప్రభుత్వం రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్ నేడు బీజేపీ పార్టీ చేపట్టిన సభకు అమీత్‌షా, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌లు వస్తుంటే వారి సభకు ఎలా బస్సులు కేటాయిస్తారని ఆరోపించారు. ఈ సమావేశంలో తూము చౌదరి, తాండ్ర నాగబాబు, కనకరాజు, మారెల్ల నరసింహారెడినడ, దుర్గారాశి సతీష్, వనమా రాము, చిమట నాగేశ్వరరావు, వెంకటేష్, మహేష్, కల్లూరి సంపత్, వాంకుడోత్ రవి, రాము, కల్యాణ్‌లు పాల్గొన్నారు.

## తన జీవితాంతం కష్టజీవుల పక్షాన నిలిచిన వ్యక్తి జర్నలిస్టు పీ.వీ.శ్రీనివాస్



**-రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్**

భద్రాచలం ప్రభాతవార్త: సమాజం కోసం పనిచేస్తూ ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తుల జన్మలే ధన్యమైనవని తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అన్నారు. ప్రజల కోసం పనిచేస్తూ వారి సమస్యలకు విరుగుడులను కనిపెట్టడమే సామాజిక కార్యకర్తలు చేయవలసిన కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. భద్రాచలంలో ఆదివారం కేకే ఫంక్షన్ హాల్‌లో జరిగిన జర్నలిస్ట్ పివి శ్రీనివాస్ సంస్మరణ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని జూలూరు ప్రసంగించారు. అట్టడుగు వర్గాలకు చెందిన పీవీ శ్రీనివాస్ అంచలంచలుగా ఎదిగి నవ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగారని తెలిపారు. శ్రీనివాస్ సమాజం కోసం పని చేసారు. తన జీవితాంతం కష్ట జీవుల పక్షాన నిలిచాడని జూలూరు అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ వేణుమాధవ్ మాట్లాడుతూ.. ప్రజాసాహిత్యాన్ని ముద్రించటంలో, ప్రజల వద్దకు చేరవ చేయడంలో పీవీ శ్రీనివాస్ కృషి మరువలేనిదని అన్నారు. ఈ సభలో టి.జగన్‌మోహన్ జర్నలిస్టు, కోయ చంద్రమోహన్ తెలంగాణ బుక్ ట్రస్ట్ కార్యదర్శి, ప్రొఫెసర్ నారా కిషోర్, బి.రాజు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జర్నలిస్ట్ వై.జె.రాంబాబు, ఎం.బాలకాశి సీఐటీయు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు, సింగు నరసింహారావు సిపిఐ సీనియర్ నాయకులు, నవతెలంగాణ ఖమ్మం మేనేజర్ జావెద్, అడ్వకేట్ చైతన్య, జడ్పీటీసీ శరత్, శ్రీనివాస్ సతీమణి స్వర్ణ జ్యోతి, వారి మిత్రులు రమేష్, సింగు మురళి, గిరి తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా సభలో వేదికపై రంగాకిరణ్

కొత్తగూడెం, ఆగస్టు 27 – ప్రభాతవార్త: బీజేపీ కేంద్ర మంత్రి అమీత్‌షా బహిరంగ సభ ఆదివారం ఖమ్మంలో జరిగింది. ఈ సభకు బీజేపీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్, ఓబీసీ కేవీ ం ంగా కి ం ణ్ పాల్గొన్నారు. అయితే ఈ బహిరంగ సభలో ఆయనకు అరుదైన గౌరవం దక్కింది. అమీత్‌షా బహిరంగ సభా వేదికపై రంగాకిరణ్‌కు ఆహ్వానం లభించింది. కేంద్ర మంత్రితో పాటు ఆయన కూడా వేదికపై కూర్చొని ప్రసంగించారు.



# వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పించాలి

## వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్





**ఖమ్మం, ఆగస్టు 27, ప్రభాతవార్త ః**

వసతి గృహ విద్యార్థులకు మౌళిక వసతుల కల్పన చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్ నయాబజార్ బిసి బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలను వసతి, మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. వసతిగృహంలో గదులు పరిశీలించారు. ఎన్ని టాయిలెట్ బ్లాకులు ఉన్నవి పరిశీలించి, పిల్లలకు సరిపోవునంతగా లేవని, టాయిలెట్ బ్లాకు నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పిల్లలు ఏ పాఠశాలలో చదువుతున్నది, ట్యూటర్, పిల్లల చదువు విషయమై అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ తరగతులు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని, ఆవరణలో నీరు నిల్వ కుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా సహాయ బిసి సంక్షేమ అధికారి ఈదయ్య, వసతిగృహం సంక్షేమ అధికారి వెంకటేశ్వర రావు, అధికారులు ఉన్నారు.



## ఘనంగా బోనాల జాతర

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 27 – ప్రభాతవార్త:**

మండలంలోని బంగ్లోస్ ఏరియాలో ఉన్న శ్రీశ్రీశ్రీ పోచమ్మతల్లి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం బోనాల జాతర కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆలయ నిర్వాహకులు పల్లా రాజనర్సు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. కొత్తగూడెం పట్టణంలోని లేపాక్షి రోడ్ నుంచి రైతుబజార్ మీదుగా ఎంజీరోడ్ గణేష్ టెంపుల్ నుంచి బంగ్లోస్ ఏరియా దేవాలయం వరకు మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించేందుకు తరలి వెళ్లారు. వివిధ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి.



# అమిత్ షా వస్తే అరెస్టు చేస్తారా



**ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త :**

విద్యార్థి, యువజన కార్మిక సంఘాల నేతల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న కేంద్రం ప్రభుత్వం, వంతపాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఖమ్మం పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఖమ్మంలో ఎఐటియుసి పిడిఎస్‌యు నేతలను ఖమ్మం రెండవ పట్టణ పోలీసులు అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం హేయమైన చర్య అని ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భద్రాద్రికొత్తగూడెం, వరంగల్ జిల్లాల ఇన్చార్జి మందా వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుడుం ప్రవీణ్, పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కార్యదర్శి జి.మస్తాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఖమ్మం పర్యటనకు వస్తున్న సందర్భంగా విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలు ఎక్కడ అడ్డుకుంటారో అని అమిత్ షాని నిలదీస్తారని భయంతో నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారని విమర్శించారు. అక్రమంగా అరెస్టు అయినవారిలో ఎఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మోహన్‌రావు, పిడిఎస్‌యు జిల్లా కమిటీ సభ్యులు ఎం.రామకృష్ణ, జె.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్‌షా వస్తున్న నేపథ్యంలో ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

రైతు గోస బీజేపీ భరోసా పేరుతో ఖమ్మంలో బీజేపీ నిర్వహిస్తున్న సభకు హోం శాఖ మంత్రి అమిత్ షా వస్తున్నారనే పేరుతో ముందస్తు చర్యగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఎఐపికెఎస్) జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య, ఇతర ప్రజాసంఘాల నాయ కులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఎఐపికెఎస్) ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు ఖండించారు. ఇది అప్రజాస్వామిక చర్య అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం ఢిల్లీ సరిహద్దుల్లో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఏడాదికి పైగా రైతులు ఉద్యమించిన సందర్భంలో రైతులకు వారి డిమాండ్లను నెరవేరుస్తాననని లిఖితపూర్వక హామీ ఇచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఏమి అమలు చేయలేదని, పండించిన పంటకు కనీసం మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతు ఉద్యమంలో లఖింపూర్ కేరి సంఘటన, రైతు ఉద్యమంలో భాగంగా 750 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలకు న్యాయం చేయాలని, రైతంగాన, కార్మిక సమస్యలను పరిష్కరించకుండా రైతు గోసా బీజేపీ భరోసా పేరుతో సభని నిర్వహించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లా రైతాంగానికి నష్టం చేకూర్చే గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అలైన్మెంట్‌ను ఖమ్మం జిల్లా నుండి మార్చాలని, లేదా ప్రస్తుతం బహిరంగ మార్కెట్ ప్రకారం సరైన ధర చెల్లించాలని, అలాగే కనీస మద్దతు ధర గ్యారంటీ హక్కుగా చట్టం తేవాలని ఆయన డిమాండ్ చేశారు.






## సందేశ్ కరాటే అకాడమీ విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మంలో ఆదివారం స్థానిక విన్ ఫీల్డ్ హై స్కూల్‌లో సందేష్ కరాటే అకాడమీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లను నిర్వహించగా 27 మంది విద్యార్థులు తమ ప్రతిభను చూపి వివిధ విభాగాలలో ఆరంజ్, యెల్లో బెల్ట్, సర్టిఫికెట్‌లు సాధించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షులుగా తెలంగాణ స్టేట్ చీఫ్ వి.చంద్రశేఖర్, సీనియర్ కారటే మాస్టర్స్ ఎం.ఏ.గఫూర్, కరాటే రాము, బి.అశోక్‌లు వ్యవహరించారు. కరాటే బెల్ట్ సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ సందేష్‌ను, సహాయ, సహకారాలు అందించిన విన్ ఫీల్డ్ హై స్కూల్ మేనేజ్మెంట్‌కు, ప్రముఖ సమాజ సేవకుడు, జిల్లా బిఆర్ఎస్ నాయకులు పల్లా కిరణ్‌కుమార్ తమ అభినందనలు తెలియజేశారు.

## చంద్రాయన్ సక్సెస్‌లో భాగమైన మహిళ తల్లిదండ్రులకు ఆర్యవైశ్యుల సన్మానం



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

సాయి గణేష్ నగర్ వాసవి క్లబ్ తరపున పుండరి ప్రసాద్ సమావేశంలో చంద్రాయన్ సక్సెస్‌లో భాగమైన ఆర్యవైశ్య మహిళ శ్రావణి తల్లిదండ్రులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం వాసవి ఇంటర్నే షనల్ వైస్ ప్రెసిడెంట్ గోల్డెన్ కేసీజీఎఫ్ కడవెండి శ్రీనివాస్ అధ్యక్షతన జెడ్‌సీ పుండరి ప్రసాద్, మహంకళీ మల్లేష్, ఐపీసీ కుమ్మరికుంట్ల శ్రీనివాస్, ఖమ్మం క్లబ్, శివాలయం క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీల, క్లబ్ ప్రెసిడెంట్ ఓంకార్, ఫనిరాజుకుమార్, ట్రీస్రర్ విశ్వనాథం, వెచ్చా కిషోర్, కొడుమురు భద్రయ్య, భూమా నవీన్, కండిబండ భీమయ్య, యక్కల వెంకటేష్ తదితరుల సమక్షంలో భరత జాతి గర్వించదగ్గ అమ్మాయిని కన్న ఆ తల్లిదండ్రులు అయిన యక్కల ప్రసాదరావు, సుజాత దంపతు లకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కడవెండి శ్రీనివాస్ యక్కల శ్రావణితో లైవ్‌లో మాట్లాడి ఆమెను ఆమెను అభినందించారు.

## ఈ నెల 31న వినాయక చవితి ఉత్సవ కమిటీ ఏర్పాటు

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 27 – ప్రభాతవార్త:**

ప్రతీ సంవత్సరం పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆనవాయితీగా అందరికీ తెలిసిన విషయమే. భగవత్ సంకల్పంతో ఈ ఏడాది కూడా కొనసాగించే ప్రక్రియలో భాగంగా వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు వీహెచ్‌పీ ఉపాధ్యక్షుడు దారా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 31వ తేదీన స్థానిక వివేకానంద స్కూల్‌లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, గణేష్ మంటపాల నిర్వాహకులు,పుర ప్రముఖులు, వీహెచ్‌పీ బంధువులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.




## పచ్చదనం పెంచే అతి పెద్ద ప్రయత్నం తెలంగాణకు హరితహారం

**-జడ్పిటిసి పోశం నర్సింహరావు**

*మణుగూరు రూరల్,ఆగస్టు 27 ప్రభాతవార్త:*



మణుగూరు మండల కేంద్రంలోని తహశీల్ధార్ కార్యాలయ ఆవరణలో జడ్పిటిసి పోశం నర్సింహరావు,తహశీల్ధార్ రాఘవరెడ్డి హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మొక్కలు నాటారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. భూ భాగంలో 33శాతం పచ్చదనం ఉంటేనే వాతావరణ సమతుల్యం సాధ్యమవుతోందన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాల నేపథ్యంలో అడవులు తరగిపోతున్నాయి. వర్షం తగ్గుమొఖం పడుతుందని మానవ జీవితమే అల్లకల్లోలం అవుతుందని ఈ పరిస్దితిలో మార్పు తేవడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్దితో ప్రయత్నాలు కోటి మొక్కలు నాటే కార య్రక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. నాటిన మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాసరావు,లీలావతి,యుడిసి నర్సింహరావు, మౌలాలి, సర్వేయర్ తిరుపతయ్య,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మా గోడు వినండి సారు..

**-పూర్తి స్థాయిలో ప్యాకేజీ ఇచ్చేంత వరకు ఇండ్లు ఖాళీ చేసేది లేదని రైల్వే ట్రాక్ నిర్వాసితుల ఆందోళన.**

*మణుగూరు రూరల్,ఆగస్టు 27 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని భగత్‌సింగ్ నగర్,కళీమాత ఏరియా,గాంధీనగర్ గ్రామాల్లోని బిటిపిఎస్ రైల్వేలైన్ నిర్వాసితులు ఆదివారం మణుగూరు తహశీల్దార్ కార్యాలయం చేరుకొని తమకు నా య్యయం చేయాలంటూ తహశీల్దార్ వి.రాఘవరెడ్డి ముందు బాధితులంతా మొరపెట్టుకున్నారు. రైల్వే ట్రాక్‌లో ఇళ్లను కోల్పోయిన నిర్వాసితుల్లో కొందరికి పూర్తి స్థాయిలో ప్యాకేజీ అందలేదని, మరికొందరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద తమకు ఎలాంటి పరిహారం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిహారం చెల్లించకుండా తమ భూముల్లో రైల్వేలైన్ పనులు కొనసాగన్విబోమని చావడానికైనా సిద్దంగా ఉన్నామని బాధితులు వాపోయారు.జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రీసర్వే చేస్తామని అధికారులకు సహకరించాలని తహశీల్దార్ నిర్వాసితులను కోరారు.

## అందరూ మొక్కలు నాటాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27 :*

అందరూ మొక్కలు నాటి సంరక్షించాలని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ రాఘవరెడ్డితో కలిసి తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అడవులు ఉంటేనే వర్షాలు పడతాయని పచ్చదనంతోనే ఆరోగ్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాస్‌రావు, లీలావతి, నర్సింహారావు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

**-మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27 :*



ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలని మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మండలంలో పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు కేంద్రాలను పరిశీలించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు కేంద్రాల్లో 18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటర్‌గా తమ పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆర్ఐలు శ్రీనివాసరావు, లీలావతి పాల్గొన్నారు.

## కోతకుగురైన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టండి

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆదివారం పెదవాగు బ్రిడ్జి వద్ద కోతకు గురైన రోడ్డును పరిశీలించారు.ఈ సందర్భంగా కరకగూడెం కాంగ్రెస్‌పార్టీ మండల అద్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ..ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కరకగూడెం చిరుమళ్ళ గ్రామాల మద్యలో ఉన్న పెదవాగు బ్రిడ్జి వద్ద రోడ్డు కోతకు గురికావడంతో నెలరోజులుగా సుమారు 8 గ్రామాల ప్రజలు చాల ఇబ్బంది పడుతున్నారని. అత్యవసరమైతే అంతే సంగతని ప్రాణాలు అరచేతులో పెట్టుకొని బిక్కు,బిక్కు జీవనం సాగిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు చొరవ తీసుకొని కోతకు గురైన రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని పేర్కొన్నారు. మిట్టపల్లి నితిన్,పోలెబోయిన రుక్నారావు.చందా వెంకట రత్తమ్మ,కోరగట్ల విశ్వనాధం తధితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్దలతో బోనాలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27 :*



మణుగూరు మండలంలో అత్యంత భక్తి శ్రద్దలతో ఆదివారం బోనాలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు ముత్యాలమ్మతల్లికి బోనం సమర్పించారు. ఆయా గ్రామాల్లో మహిళలు డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా బోనం ఎత్తుకుని అమ్మవారి ఆలయానికి వెళ్లి మొక్కలు చెల్లించి అందరం ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని, అందర్ని సల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో బుక్‌లెట్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27 :*




మణుగూరు ఆర్టీసీ డిపో వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఎస్‌డబ్ల్యూఎఫ్) ఆధ్వర్యంలో తయారు చేసిన టీఎస్‌ఆర్టీసీ కార్మికులు గవర్నమెంట్‌లో విలీనం ఆంధ్ర ప్రదేశ అనుభవాలు, ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రతిపాదనలు అనే బుక్‌లెట్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్, సీఐటీయూ నాయకులు రాంబాబు, శ్రీనివాసరావు, నర్సింహారావు, కేవీరామారావు, సుధాకర్, సల్లి, రవి, సురేష్, ఆర్‌ఎన్‌రావు, ప్రతాప్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆపరేటర్ మృతి

*పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 27 :*



మండలంలోని ఏడూళ్ల బయ్యారం విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో విద్యుత్ ఆపరేటర్ విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... కుక్కునూరు మండలం ఘనపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి రమేష్(38) మండలంలోని ఏడూళ్ల బయ్యారం సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం విధి నిర్వహణలో భాగంగా సబ్ స్టేషన్ యార్డులో ఫీడర్ ఆన్ చేస్తుండగా బ్రేకర్‌కు ఒక్కసారిగా విద్యుత్ ప్రసరించడంతో విద్యుత్ షాకుకు గురయ్యాడు.ప్రతి విద్యుత్ స్టేషన్‌లోనూ 24 గంటలు ఏదో ఒక చోట బ్రేకర్స్ ఆన్ ఆఫ్ చేస్తుంటారు. అటువంటి బ్రేకర్స్‌కు విద్యుత్ సరఫరా రావడం అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ విషయం తెలిసిన ఆపరేటర్లు, విద్యుత్ సిబ్బంది ఆశ్చర్యానికి లోనయ్యారు. అక్కడ ఉన్న సిబ్బంది గమనించి వెంటనే పినపాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో వెంటనే ప్రైవేట్ వాహనంలో మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు రమేష్ మృతి చెందినట్లు తెలిపారు. ఇతని మృతిపై పూర్తి విచారణ చేపట్టాలని విద్యుత్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఏడూళ్ల బయ్యారం ఎస్సై ఎస్‌కే నాగుల్‌మీరా తెలిపారు.

## కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.!

**- మినీ అంగన్‌వాడీ టీచర్ల హర్షం**

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త:*

రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్‌కు అండగా ఉంటామని మినీ అంగన్‌వాడీ టీచర్లు స్పష్టం చేశారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మినీ అంగన్‌వాడీ టీచర్లు సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత, మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మినీ అంగన్‌వాడీ టీచర్లను ప్రమోట్ చేస్తూ నిర్ణయం తీసుకోవడం ఎంతో హర్షణీయమన్నారు. మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా సీఎం కేసీఆర్ ప్రకటించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు శోభతో పాటు మినీ టీచర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఫోటో జర్నలిస్టులు

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త:*

భూపాలపల్లి పట్టణం మంజూర్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని.. తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ (టీపీజేఏ) జిల్లా కమిటీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అలాగే, ఫోటోగ్రాఫర్ల సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీపీజేఏ జిల్లా అధ్యక్షులు జాలిగం రాజు, ఉపాధ్యక్షులు ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి బండ మోహన్, కోశాధికారి కారుకూరి సతీష్, సహాయ కార్యదర్శి దండుగుల అశోక్, ప్రచార కార్యదర్శి తోట చంద్రశేఖర్, గుర్రం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుగోస బిజెపి భరోసా యాత్రకు తరలిన నాయకులు



మహబూబాబాద్, ఆగస్టు27, ప్రభాతవార్త

ఖమ్మంలో జరుగుత్ను రైతుగోస బిజెపి భరోసా యాత్రకు మహబూబాబాద్ నుండి భారీగా తరలివెళ్లారని కార్యక్రమ ఇంచార్జ్ మాజి ఎంపి చాడ సురేష్‌రెడ్డి, గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సెన్‌నాయక్‌లు తెలిపారు. ఆదివారం ఖమ్మంలో జరుగుతున్న సభకు సుమారు 10వేల మంది 206బస్సులలో వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతుగోస సభకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా హాజరవుతున్నారన్నారు. బిజెపి సభకు వెళ్తున్న ప్రజలను చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురడం ఖాయం అని వారు ధీమా వ్యక్తం చేశారు. వారి వెంట వర్దన్‌రెడ్డి, రామచంద్రారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య, వల్లబి వెంకటేశ్వర్లు, చేల్పూరి వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, సిద్దార్థరెడ్డి, సింగారపు సతీష్, పల్లె సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సభకు తరలిన బిజెపి శ్రేణులు



కురవి, ఆగస్టు27, ప్రభాతవార్త

ఖమ్మంలో జరుగుతున్న రైతు గోస బిజెపి భరోసా బహిరంగ సభకు కేంద్రమంత్రి అమిత్‌షా హాజరవుతున్నందున ఆదివారం మండలం నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారని మండలపార్టీ అధ్యక్షుడు రామోజు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిజెపి గాలి వీస్తుందని రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని వారు ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా నాయకులు కొంతం

# మేడారం రోడ్లపై పట్టింపేది ....

*-మహాజాతర వస్తేనే పనులకు మోక్షం ఉంటుందా..? -పట్టింపులేకుండా వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు*

*-చీమలదార వలెనే తరలివస్తున్న భక్తులు -మహాజాతరకు ఇంకా 5 నెలలు మాత్రమే మిగిలి ఉంది*

## -నిధుల మంజూరులో నిర్లక్ష్యమెందుకో ...?



మేడారం, ప్రభాతవార్త :

మేడారం రోడ్ల మరమ్మత్తులపై పట్టింపేది అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. వేలాదిమంది భక్తులు వాహనాలలో తరలి వచ్చి మొక్కులు సమర్పిస్తున్నారు. ఆదివారం అయితే చీమలదార తలపించే విధంగా భక్తులు పొరుగు రాష్ట్రాల నుండి వస్తున్నారు. తెలంగాణ ప్రాంతం నుండి కాకుండా ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి ఆదివారం వాహనాలలో తరలి వచ్చారు. మామూలు రోజులలో వేలాదిగా తరలివస్తున్నారు. మేడారం సందర్శించి తదితర మొక్కులు సమర్పించి బొగత జలపాతం, లక్నవరం, దామరవాయిలోని రాకాసిగుహలు, అడవుల అందాలను తిలకించి మూడు రోజుల పాటు జాతర పరిసరాలలో విడిది చేస్తున్నారు. శివరాం సాగర్ చెరువు మూల మలుపు వద్ద, ఆర్టీసీ వై.జంక్షన్ వద్ద ఇంగ్లీష్ మీడియం స్కూల్ ముందట, వెంగళాపురం గ్రామం వెలుపల బీటీ అంతా కొట్టుకుపోయి పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. వాహనాలు నడువలేని విదంగా ఉంది. ప్రతి రోజు భక్తులు దర్శనానికి వాహనాలలో వస్తున్నారు. ఆ గుంతల్లోనుండి రావాలంటే ప్రమాదాలు జరుగుతుండగా అవస్థలు పడాల్సి వస్తుందంటున్నారు.

- నిర్లక్ష్యం నీడలో రోడ్ల పనులు

మేడారం పరిసరాల్లో గత అంతర్గత రోడ్లు, మరమ్మత్తులకు నిర్లక్ష్యం నీడలోనే మగ్గుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. అక్కడక్కడ పాడైన రోడ్లను సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు. జాతర నిధులు వస్తేనే మరమ్మత్తు పనులు చేపటిస్తామంటున్నారు. ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు, ఆర్ అండ్ బీ అధికారులు నామమాత్రంగా కొలతలు కొలుచుకుని వెళ్ళారే తప్ప మేడారం వైపున కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వస్తున్నాయి. జాతర ఇంకా పట్టుమని 5 నెలలే మిగిలి ఉంది.

-జిల్లా కలెక్టర్ దృష్టి పెడితేనే పనులు

మేడారం పరిసరాలలోని ప్రధాన రోడ్లపై జిల్లా కలెక్టర్ దృష్టి పెడితేనే సంబంధిత శాఖ అదికారులు వచ్చి చూసే అవకాశం ఉందంటున్నారు. అధికారులపై పాలకపక్షం పట్టించుకోకపోవడమే అధికారులు అలుసుగా చేసుకుంటున్నారు. రోడ్ల దుస్థితిని కలెక్టర్ పట్టించుకుని పాడైన రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మేడారం వచ్చే భక్తులు కోరుతున్నారు.

# వరద బాధితులకు స్వచ్ఛంద సంస్థ సహాయం

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం వీరాపురం కోయ చెరువు గ్రామాల ప్రజలకు వైఎస్‌టిఏఆర్ స్వచ్ఛంద సంస్థ వారు ఇటీవల కురిసినటువంటి భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగడంతో సర్వం కోల్పోయిన నిరుపేద గిరిజనులకు కొంతమంది దాతలు మేమున్నామంటూ ముందుకు వచ్చి నిత్యవసర సరుకులు, బియ్యం పంపిణీ చేయడం జరిగింది. అందులో భాగంగా ఆదివారం వైఎస్‌టిఈఆర్ స్వచ్ఛంద సంస్థలు, బాధిత గిరిజనులకు దుప్పట్లో బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్‌టిఈఆర్ రాష్ట్ర అధ్యక్షులు సునీల్, సింగాడె స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాగ్యశ్రీ, తెలంగాణ మహిళ విశ్వవిద్యాలయ వైఎస్‌టిఈఆర్ యూనిట్ కోశాధికారి పద్మిని, సభ్యులు




సందీప్ వెంకటేష్, కిరణ్, స్థానిక ఏటూరునాగారం బిఆర్ఎస్ నాయకులు కునూరు మహేష్ గౌడ్, ఎండి.ఖాజా పాషా, ఎంపీటీసీ కోట నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.




# పద్మశాలి రాజకీయ శంఖారావాన్ని జయప్రదం చేయాలి



గుండాల, ఆగస్టు 27 ప్రభాతవార్త :

అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణా ప్రాంత పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబరు 3న ఛలో హైదరాబాద్‌ను పిలుపునిచ్చిన నేపథ్యంలో పద్మశాలి రాజకీయ శంఖారావంలో కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు పోలు కనకయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఛలో హైదరాబాద్ వాల్ పోస్టర్‌ను కుల బాధవులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదారాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియం, ఎల్బీనగర్ కొండా లక్ష్మణ్ ప్రాంగణంలో నిర్వహించే వేదిక ద్వారా పద్మశాలీల రాజకీయ శంఖారావం సదస్సును నిర్వహిస్తున్న నేపథ్యంలో కులబాంధవులు ఇంటికొకరు చొప్పున కదలి రావాలని పిలుపునిచ్చారు. పద్మశాలీల సంక్షేమంతోపాటు రాజకీయవాటా సాధనే లక్ష్యంగా మన బలం రాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగే విధంగా కదలి రావాలని మన కుల జనాభా ప్రాతిపదికన మనకు ప్రాధాన్య ఇచ్చేంత వరకు విశ్రమించకుండా పోరాటాలకు సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్త రామకృష్ణ, దేవసాని సదయ్య, కొంతం నాగార్జున ( శివ ), చెన్న రాంబాబు, కందగట్ల సురేందర్, సామల అనిల్, మార్త అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రవి విస్తృత పర్యటన



ఇల్లెందు రూరల్, ఆగస్టు 27 - ప్రభాతవార్త:

మండలంలోని ముకుందాపురం గ్రామంలో ఇల్లెందు నియోజకవర్గ అభ్యర్థిగా డాక్టర్ రవి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పథకాలను ప్రజలకు కూలంకశంగా వివరిస్తున్నారు. గ్రామ గ్రామాల్లో ప్రజలను తమ పార్టీ చేస్తున్నటువంటి పథకాలకు సహకరించాలని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తేనే మన మనుగడ ఉంటుందని, మరలా బీఆర్ఎస్, బీజేపీలను తీసుకొస్తే మరింతగా మనల్ని మోసం చేసానతరని అన్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రతీ రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీని, నిరుద్యోగ భృతిని, వృద్దులకు పెన్షన్, గ్యాస్ సిలిండర్‌పై తగ్గింపు ధరలకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, రమేష్, రవి, నగేష్‌లు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహ దేవస్థానానికి పోటెత్తిన భక్తజనం

మంగపేట రూరల్ ప్రభాతవార్త:

మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ హేమచల లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి జనం పోటెత్తడం జరిగింది. ఆదివారం సెలవు దినం కవడంతో సుదూర ప్రాంతాల నుండి మల్లూరులోని శ్రీ హేమచల లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చి స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయం యొక్క విశిష్టితను ఆలయ పూజారులు భక్తులకు వివరంగా తెలిపారు.

## బంచరాయితండాలో తీజ్ వేడుకలు



కురవి, ఆగస్టు27, ప్రభాతవార్త

మండలంలోని బంచరాయితండాలో ఆదివారం తీజ్ పండుగను గిరిజన మహిళలు సాంప్రదాయబద్దంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న దేవెందర్‌నాయక్ మాట్లాడుతూ.. ఈ తీజ్ పండుగ పెళ్లికాని యువతులు నిర్వహిస్తారన్నారు. బంజారాల సంస్కృతి సాంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రత్యేకమైందని పండుగలో బోరడి ఋప్పెరో కార్యక్రమం ప్రత్యేక ఘట్టం అన్నారు. బోరడి అంటే రేగుముళ్ల అని, ఋప్పెరో అంటే గుచ్చడం అని అర్థం. బుట్టలో గొదుమలను చల్లి రోజు సాయంత్రం బోరడి ఋప్పెరో కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. 7వ రోజు ఢమోళి చర్మో అంటే రోట్టెలు, బెల్లం కలిపిన ముద్దను భవాని అమ్మవారికి సమర్పిస్తారన్నారు. తొమ్మిదోవ రోజు బంజార ఆరాధ్య దేవతల ప్రతిరూపాలను మట్టితో తయారుచేసి పూజించి పెళ్లి జరిపిస్తారు. పెళ్లికాని ఆడపిల్లలు తమను డోక్రిగా ఊహించుకొని పెళ్లి అయితే ఇంటిని వదిలిపెట్టి వెళ్లాల్సి వస్తుందని ఏడుస్తారు. చివరిరోజు తీజ్ ఉత్సవానికి బందువులను ఆహ్వానించి నూతన వస్త్రాలు ధరించి అత్యంత పవిత్రంగా మేరామా భవాని సేవాభయా(సేవాలాల్)కు పూజలు నిర్వహించి గంగమ్మఒడిలో నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శరత్‌నాయక్, సీతారాంసాదు, మాలు సాదు, బిచ్చ సాదు, పున్నం, రామారావు, భరత్, రాములు, భాస్కర్, సుధాకర్, కిషోర్ పాల్గొన్నారు.

## నాగేశ్వర్‌రావు మరణం సిపిఐ పార్టీకి తీరనిలోటు



బయ్యారం, ఆగస్టు27, ప్రభాతవార్త

మద్దునూరి నాగేశ్వర్‌రావు మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. ఆదివారం ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బడుగుబలహీన వర్గాలకు అండగా ఉంటూ వారికోసం అనేక భూపోరాటాలు నిర్వహించారన్నారు. ఈ పోరాటాల సందర్భంగా అతనిమీద ఏడు కేసులు నమోదు అయ్యాయని జైలుజీవితాన్ని కూడా అనుభవించాడని గుర్తుచేశారు. బయ్యారం ఉక్కుపరిశ్రమ సాధన కోసం, పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ చేసిన ప్రతి పోరాటంలో ఆయన పాల్గొన్నారన్నారు. ఆయన కలలు గన్న సమసమాజ స్థాపన కోసం ముందుండి ఉద్యమాలు నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి సారిక శ్రీను, కలింగరెడ్డి, స్వామి, లోకేష్ పాల్గొన్నారు.

## స్పాట్ అడ్మిషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, ఆగస్టు27, ప్రభాతవార్త

మహబూబాబాద్ సోషల్‌వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరానికి ఈ నెల 28న స్పాట్ అడ్మిషన్‌కై ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. బైపిసి గ్రూప్‌లో-2 ఉండగా బిసి-1, ఎస్సి-1, పిఎస్‌టిటిలో 3ఉండగా ఎస్సీ వారికే మూడు ఖాలీలు కలవని ఆమె తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఇసుక లారీఢీ: వ్యక్తి మృతి

వాజేడు, ఆగస్టు27, ప్రభాతవార్త: మండల పరిధిలోని జగన్నాధపురం వైజంక్షన్ వద్ద ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిపైకి అటూగా ఇసుకలోడ్‌తో వేగంగా వస్తున్న లారీ ఢీకోట్టడంతోపాటు అతనిపై నుండి వెళ్లడంతో ఆయువకుడి అక్కడిక్కడే మృతిచెందాడు.శరీరం మొత్తం నుజ్జు నుజ్జు కావడంతో గుర్తుపట్టలేనంతగా చిధ్రమైంది.వ్యక్తిని ఢీకొన్న లారీ ఆగకుండా వెళ్లిపోవడంతో అక్కడే ఉన్న స్థానికులు వెంబడించి పట్టుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించారు.

## ఖమ్మం సభకు తరలిన బిజెపి శ్రేణులు



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):

ఖమ్మంలో జరుగుతున్న బిజెపి రైతురణభేరి బహిరంగ సదస్సుకు అశ్వారావుపేట నియోజకవర్గం నుండి భారీగా బిజెపి శ్రేణులు తరలివెళ్ళారు. ఖమ్మంలో జరుగుతున్న సదస్సుకు కేంద్ర మంత్రి అమిత్‌షా హాజరౌతున్న నేపద్యంలో అశ్వారావుపేట నుండి ప్రత్యేక బస్సుల్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్ళడం జరిగింది.

## పోలింగ్ బూత్‌ల వద్ద అన్ని సదుపాయాలు ఉండాలి



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త

త్వరంలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించనున్న నేపధ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్, అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబు మండల అధికారులకు సూచించారు. ఆదివారం మండలంలో పర్యటించిన ఆయన పలు పోలింగ్ బూత్‌లను సందర్శించి వసతులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఇబ్బందులు పడకుండా చేయాల్సిన ఏర్పాట్లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ముత్యాలమ్మలకు బోనం వేడుకలు



మంగపేట రూరల్ (ప్రభాతవార్త):

ఆదివారం మంగపేట గ్రామంలో బొడ్రాయి ముత్యాలమ్మ గ్రామ దేవతలకు మంగపేట మాజీ సర్పంచ్ జవంగుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో డోలి వాయిద్యాలతో అంగరంగ వైభవంగా భక్తనాలు సమర్పించుటం జరిగింది. గ్రామప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన పూజారుల సంఘం మండల అధ్యక్షుడు మానపల్లి వేణు, ప్రధాన కార్యదర్శి పల్లపు హరీష్, కొంచెం శ్రీనివాస్, అలివేలు రవి, నారాయణ, గౌరయ్య, గ్రామ ప్రజలంతా పాల్గొనడం జరిగింది.

## దోబీఘాట్‌నూ కమ్మేశారు !

(పరకాల-ప్రభాతవార్త)

పరకాల పట్టణ రజకుల కోసం దామెర చెరువు శిఖంలో ధోభిఘాట్ నిర్మించారు.సర్వే నెంబర్ 508లో సుమారు 6.30 ఎకరాల భూమిలో నిర్మాణం జరిగింది.అప్పట్లో దామెర చెరువు కింద ఆయకట్టు భూమిలో ఎక్కువగా వరి పంట సాగు చేసేవారు.దాంతో నీరు పడక పరకాల రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చలివాగు వద్దకు రజకులు బట్టలు ఉతికేవారు.అలాంటి దుస్థితిని గుర్తించిన అప్పటి ప్రభుత్వం రజకుల కోసం దామెర చెరువు శిఖం ప్రాంతంలో ధోభిఘాట్ నిర్మించి ఇచ్చింది.అయితే ఆ సమయంలో ధోభిఘాట్ కోసం బోరు వేయాల్సి ఉండగా వేయకపోవ డంతో అది నిరుపయోగంగా ఉండిపోయింది.అయితే ప్రస్తుతం పట్టా భూముల పేరా ధోభిఘాట్ నిర్మాణాలు జరిగి అడొక కాలనీగా మారిపోయింది.ప్రస్తుతం ఆనవాళ్లు ఉన్న ధోభిఘాట్ నుంచే పరకాల నుంచి సీతారాంపురం వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగింది.ముఖ్యంగా దామెర చెరువు మినిట్యాంక్ బండ్‌గా రూపుదిద్ది సుందరీకరణ పేర చేపట్టిన పనులు ధోభిఘాట్‌ను ఔట్ చేసిందని రజకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




## రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రానికి దారేది ... ?





దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 27, ప్రభాతవార్త:

ప్రభుత్వం లక్షలరూపాలు ప్రజా ధనాన్ని వెచ్చించి ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రానికి కనీస దారి సౌకర్యం కూడా లేదని ప్రజలు వాపోతున్నారు. స్థానిక దమ్మపేట మార్కెట్ యార్డు రహదారి మీదుగా ముష్టి బండ వెళ్లే మార్గంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య ఉప కేంద్ర భవనాన్ని నిర్మించారు. రోడ్డు పక్కనే నిర్మించినా కనీసం అక్కడ ఆరోగ్య కేంద్రం ఉందని పరీక్షించి చూస్తే తప్ప కనిపించదు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో నర్సరీని కూడా ఏర్పాటు చేయడంతో పెరిగిన మామిడి మొక్కలతో పిచ్చి మొక్కలు కూడా పెరిగి పెద్ద పెద్ద వృక్షాలు కావడంతో ఆరోగ్య ఉప కేంద్రానికి దారి కనిపించకుండా బయట నుండి చేసే వారికి భయానక వాతావరణం ఏర్పడింది. ఇక్కడ ఒక ఏఎన్ఎం, ముగ్గురు ఆశా వర్కర్లు విధులు నిర్వహిస్తున్నారు. కనీసం ఈ ఉప కేంద్రంలో నీటి సౌకర్యం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. నిత్యం వైద్యం కోసన చిన్న పిల్లలు, పెద్దలం వెళ్తుంటామని వెళ్లే మార్గంలో విష సర్పాలు కూడా దర్శనమిస్తున్నాయని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వైద్యం కోసం వెళ్లాలి వస్తుందని పలువురు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఆరోగ్య ఉప కేంద్ర భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, అలాగే భవనం చుట్టూ ఉన్న వృక్షాలు, పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



దమ్మపేట, ఆగస్టు 27 (ప్రభాతవార్త):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ పి రాంబాబు దమ్మపేటమండలంలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల నమోదు ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపధ్యంలో పోలింగ్ బూత్‌ల వద్ద జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియ, సవరణలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. అదే విధంగా పోలింగ్ బూత్‌ల వద్ద అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానిక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ముజాహుద్దీన్, ఎంఐఒ కీసరి లక్ష్మి, డిప్యూటి తహశీల్దార్ భావన, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేదాంతపురం ఆలయంలో శ్రావణ పూజలు

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 27 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న అమ్మవారి ఆలయంలో ఆదివారం శ్రావణమాస ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, హారతులు, కుంకుమ పూజలు జరిపి హారుతులు నిర్వహించారు. సుదూర ప్రాంతాలకు చెందిన పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

# విజయవంతమైన ఉచిత వైద్యశిబిరం

వైరా,ఆగస్ట్27,(ప్రభాతవార్త):
లయన్స్‌క్లబ్ వైరా ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆదివారం వైరాలో శారద నర్సింగ్‌హోమ్ వదనద ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్యశిబిరాన్ని లయన్ విడిజి2 నంబూరు మధు, పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ క్లబ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. డాక్టర్ కోటయ్య హాస్పిటల్ నందు జరిగిన కార్యక్రమంలో దాదాపు 700 మంది వైరా పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వారికి బిపి, షుగర్ పరీక్షలతో పాటుగా అవసరమైన 350 మందికి ఈసిజి, 2డి ఈసిహెచ్‌వో పరీక్షలు నిర్వహించగా ఐదుగురిని అత్యవసరంగా హైదరాబాద్ చూపించుకోవాల్సిందిగా తెలియజేస్తూ ఆర్థోపెడిక్, గుండె సంబంధిత



వ్యాధులు, మహిళలకు సంబంధించిన గైనిక్ సమస్యలు జనరల్ సమస్యలు తదితర పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్నవారికి రూ.50వేలు విలువ చేసే మందులను నాయుడు వరుణ్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి సహకారంతో ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వారందరికీ అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, జిఎంటి కోఆర్డినేటర్ యు.శ్యామ్‌బాబు, రీజన్ చైర్‌పర్సన్ లగడపాటి ప్రభాకర్, రీజన్ సెక్రటరీ వై.బుచ్చిరామారావు, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, బండారు సరిత, సిహెచ్.నాగేశ్వరరావు, చింతనిప్పు వెంకటయ్య, డాక్టర్ దారెల్లి కోటయ్య, నూకల శ్రీనివాసరావు, ప్రసాద్, కౌన్సిలర్ మాదినేని సునీత, కొణతాలపల్లి సుబ్బారావు, గజ్జల కృష్ణమూర్తి, జి.రామకృష్ణ, పూర్ణకంటి దాసు, దొడ్డా వరప్రసాద్, నూకల అన్నపూర్ణ, యశోద హాస్పిటల్ ఇంచార్జి జాన్‌బాబు, డాక్టర్లు సోయబ్, డాక్టర్ సుబం, డాక్టర్ మానసారెడ్డి, లికిషా, డాక్టర్ ఉమాదేవి, ఎం.శ్రీధర్, నాగార్జున, నర్సింగ్ స్టాఫ్ ప్రభావతి, మతుర, సరిత, భారతి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సభ నిర్వహణ కోసం రైతు సంఘం
# నాయకులు అరెస్టు అప్రజాస్వామిక చర్య

వైరా,ఆగస్ట్27,(ప్రభాతవార్త):
రైతు గోస బిజెపి భరోసా సభ పేరుతో రైతు సంఘం నాయకులు అక్రమ అరెస్టులు అప్రజాస్వామిక చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఖమ్మంలో కేంద్ర హోంమంత్రి హాజరై సభ ప్రభుత్వం అధికారిక కార్యక్రమం కాకుండా ఎన్నికల సభగా జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు నిరసన వ్యక్తం చేసే అవకాశం లేకపోయినప్పటికీ ఖమ్మం జిల్లాలో రైతు సంఘం నాయకులతో పాటు ప్రజా సంఘాలు, నాయకులు అక్రమ అరెస్టు చేయడం కెసిఆర్ ప్రభుత్వానికి మాత్రమే చెల్లుతుందని రాంబాబు అన్నారు. వ్యవసాయ రంగం



కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం రైతు భరోసా సభ నిర్వహించడం ఎన్నికల లబ్ది కోసమే అన్నారు. రైతులు మేలు కోరే ఏ ప్రభుత్వం అయిన రైతులు, రైతు సంఘాలు డిమాండ్లను పరిష్కరించాలని కనీసం సంప్రదింపులు జరపాలని, అలాకాకుండా అరెస్టులు చేయడం సరికాదని అన్నారు. ఢిల్లీ ఉద్యమంలో మరణించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం సంతాపం కనీసం సానుభూతి వ్యక్తం చేయలేదని అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు రైతులు పైకి కారు నడిపి నలుగురు రైతులతో పాటు జర్నలిస్టు మృతికి కారకుడు అని అన్నారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే భరోసా అర్థవంతంగా ఉండాలంటే ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వ్రాతపూర్వకంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# నూతన ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

కారేపల్లి, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :
సింగరేణి మండలంలో జనాభా ప్రాతిపదికన 18,19సంవత్సరాల వయస్సు నిండిన వారు ఎవ్వరైనా ఉన్న ఓటర్ నమోదు చేయించుకోకపోతే ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఖమ్మం సబ్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్ అన్నారు. సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో పోలింగ్ స్టేషన్ 57ను ఆదివారం సందర్శించి జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పట్టుకుని ఉంటారన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18సంవత్సరాల వయస్సు గల యువతి యువకులు, ఓటర్లందరు ఓటరు జాబితాను పరిశీలించుకోవాలని, ఒకవేళ తన పేరు ఓటరు జాబితాల్లో లేకున్నా...? లేదా ఏదైనా మార్పులు



చేర్పులు చేయించుకోవాలనుకున్న అక్కడే బూత్ లెవెల్ ఆఫీసర్ దగ్గర సంబంధిత ఫారంతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 ఏళ్ళు నిండబోయే వారు లేదా...? ఇప్పటికే 18సంవత్సరాల వయస్సు దాటిన వారు ఓటరు జాబితాలో తమ పేరును ఫారం-6 ద్వారా లేదా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. మరోసారి తమ పేరు జాబితాలో ఉన్నదో...? లేదో...? పరిశీలించుకోవాలన్నారు. ఇప్పటికే ఓటు కలిగి ఉన్న వారు సైతం ఓటర్ల జాబితాను చూసి ఏమైనా మార్పులు, చెర్పులు ఉంటే ఫారం-7 లేదా 8ద్వారా సరి చేసుకోవచ్చని తెలిపారు. మార్పులు , చేర్పులు, సవరణలు ఉంటే ఫారం 8లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 26,27వ తేదీల్లో 2రోజులతో పాటు సెప్టెంబర్ 2,3వ తేదీల్లో మరో 2రోజుల పాటు ఇదే తరహా ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సింగరేణి మండల తహాశీల్దార్ వంకాయల సురేష్‌కుమార్, ఆర్ఐ బాను ప్రసాద్, పరస పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ సంబురాలు



కారేపల్లి, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :
సింగరేణి మండల వ్యాప్తంగా ఆదివారం అనేక గ్రామాల్లో శ్రావణమాసం సందర్భంగా ఇండ్ల దగ్గర బోనాలు తయారు చేసుకుని గ్రామ దేవతలకు ఊరేగింపుగా వచ్చి ముత్యాలమ్మ బోనాలు గ్రామ దేవతలకు సమర్పించారు. మాదారం, పేరుపల్లి గుట్ట కింద గుంపు భాగ్యనగర్ తండాతో పాటు మాణిక్యారం గ్రామపంచాయతీలో ఆదివారం బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల పండుగలో మహిళలు, ఇంటి వద్దనే పాయసం, పులగం, గారెలు మొదలైన వంటకాలు చేసుకుని భక్తి శ్రద్ధలతో అమ్మవార్లకు, గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు. ఈ సంవత్సరం అంతా మంచే జరగాలని అందరూ సుఖశాంతులతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాలని దేవతలను వేడుకున్నట్లు తెలిపారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ భూక్యా చాందిని, యడ్లపల్లి కవిత, కొర్లపాటి కృష్ణమూర్తి, సూర సుబ్బారావు, ఈదర కోటేశ్వరరావు, చాగంటి వెంకటేశ్వర్లు '(చిన్న) తుమ్మలపల్లి నర్సింహారావు, సావిత్రి, కొర్లకుంట రామయ్య, అనిల్, ఠాకూర్, లక్ష్మీ, భవాని, యువతి యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## వైరాలో ఘనంగా రాయల జన్మదిన వేడుకలు



వైరా,ఆగస్ట్27,(ప్రభాతవార్త):
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో ఉన్న సాయిబాబా మందిరంలో తల్లాడకి చెందిన యువ రాజకీయ నాయకుడు రాయల రామారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా మందిరంలో మందిరం వేదపండితుడు రాయల రామారావు పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా ఆలయంలో రాయల రామారావుకు సన్మానం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వరరావు, మాదినేని ప్రసాద్, తుమ్మలపల్లి రమేష్, పివి.ప్రసాద్, పులి క్రిష్టార్జున్‌రావు, ఆదారి ప్రేమ్‌కఉమార్, గుజ్జర్లపూడి దేవరాజు, నల్లబోలు వెంకటరెడ్డి, విలాసాగరం నరేష్, యంగ్రాతి గోపాలరావు, రాయి హుస్సేన్, గోరింట్ల చందు, నారపోగు కిరణ్, ఐనాల నర్సింహారావు, రంగా సత్యనారాయణ, వాకదాని శ్రీనివాస్‌రావుఉ, కారుకొండ బోస్, పవన్, అప్పారావు పాల్గొన్నారు.

## వైరా బ్రాహ్మణపల్లి విద్యార్థికి మెడికల్ సీటు

వైరా,ఆగస్ట్27,(ప్రభాతవార్త):
వైరా బ్రాహ్మణపల్లికి చెందిన ఫణితి వెంకటేశ్వర్లు, రాజేశ్వరి దంపతుల కుమారుడు ఫణితి వేదాంత్ సంగారెడ్డిలోని జిఎస్‌జిఆర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు. ఈ సందర్భంత వేదాంత్ వైద్య సీటు సంపాదించడం పట్ల వైరా మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ ఫణితి ఉష, ఫణితి సైదులు దంపతులు అభినందించారు.



## గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

కారేపల్లి, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :



కారేపల్లి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యవడుతుందని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు మాలోత్ విజయ బాయ్ అన్నారు. పోలంపల్లి గ్రామంలో ఆదివారం గడపగడపకు విజయభాయి కాంగ్రెస్ నేతలు మార్నింగ్ వాక్ నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ వారి ప్రధాన సమస్యలు అయిన పక్కా ఇళ్లు పోడు భూముల పట్టాల సమస్యలతో గ్రామంలో చాలా కుటుంబాలు బాధపడుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుంది. వచ్చిన వెంటనే సమస్యలన్నీ తీరుస్తామని ధైర్యం చెప్పి భరోసా ఇచ్చి కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... 9 సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయటమే ఏజెండాగా ఎన్నికల బరిలో దిగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈమ్మడి తిరుపతిరావు, సంత మాజీ చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, జర్పుల ధోనినాయక్, గుగులోత్ లక్ష్మణ్, ఆలోత్ సందరాజు, షేక్ సైదులు, అజ్మీర హేమాల్ల, మైనార్టీ నాయకులు షేర్ పాషా, ఉపేందర్, రమేష్, వినాయక్, మనోహార్, స్వరాజ్, పండు, గణేష్, మున్ని, రాజ్‌కుమార్, రాజేందర్, పూర్ణచంద్రాంకుదోత్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ చేతకాని హామీలు ఇస్తున్న వారిని నమ్మి మోసపోవద్దు

- దివ్యాంగులకు పెన్షన్ ప్రొసిడింగ్ పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర - సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే సండ్ర





కల్లూరు, ఆగస్టు 27, (ప్రభాతవార్త)

కల్లూరు మండలానికి చెందిన 1186 మంది దివ్యాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.3,016/- ల నుంచి రూ. 4,016/-లు పెంచిన పింఛన్ ప్రొసిడింగ్ పత్రాలను ఆదివారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా దివ్యాంగుల పెన్షన్ రూ.4,016/-లు పెంచాలనే ఆలోచన చేయలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ సంక్షేమ కార్యక్రమం, పథకాలు అమలుచేసినా రాజకీయ కోణంలో అమలు చేయలేదు, పార్టీలు చూడలేదు, పేదరికమే గీటురాయిగా పనిచేసిన ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సంవత్సరాలు పరిపాలించినా రూ. 200ల కంటే ఎక్కువ పెంచాలి అనే ఆలోచన రాలేదు, చేయలేదన్నారు. భారతదేశంలో కాంగ్రెస్ పరిపాలించే రాష్ట్రాల్లో కూడా పింఛన్ రూ. 600ల కంటే ఎక్కువ ఇవ్వటం చేత కాలేదు కానీ తెలంగాణలో మాత్రం పింఛన్ రూ. 4 వేలు ఇస్తామని చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. దివ్యాంగ సోదరీ సోదరులు అడగకపోయినా ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 3,016/-ల నుంచి రూ. 4,016/-లు పించన్ పెంచిన గొప్ప మనసున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. దివ్యాంగుల సోదరీ సోదరులకు గృహలక్ష్మి పథకంలో కూడా ముందు మీకే ప్రాధాన్యత కల్పించాలని, మీకు రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారన్నారు. పెళ్ళిళ్ళు చేసుకునే నిరుపేదలకు రూ. 1,00,116/-లు కళ్యాణలక్ష్మి ఇచ్చే గొప్ప ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల తరువాత కనుమరుగయ్యే సీజనల్ నాయకులు కావాలో, విజ్ఞులైన నియోజకవర్గ ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలని సండ్ర విజ్ఞప్తి చేశారు. గత పాలకుల స్ఫూర్తితో అభివృద్ధిలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని జిల్లా, రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చేశామని ఇది మనందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, ఎంపిడిఓ బి. రవికుమార్, ఎస్ఐ రఘు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, ఎఎంసి చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, కమ్మ, మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, మాజీ సొసైటి చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావుతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షా సభకు ఖమ్మం తరలి వెళ్లిన బీజేపీ నేతలు





సత్తుపల్లి, ఆగస్టు 27, (ప్రభాతవార్త):

బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన ఖమ్మంలో బీజేఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన " రైతు ఘోష .. బీజేపీ బరోసా " సభకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి బీజేపీ నేతలు, కార్యకర్తలు బస్సులలో బయలు దేరి వెళ్లారు. ఈ ఏడాది చివరిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఖమ్మం జిల్లాలో ఆ పార్టీని బలోపేతం చేయడానికి జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం కేంద్ర హోం శాఖ మాత్యులు హమీద్‌షా ప్రత్యేకంగా ఖమ్మంలో ఏర్పాటు చేసిన రైతు ఘోష .. బీజేపీ బరోషా నేరుగా ఢిల్లీ నుండి ఈ బహిరంగ సభకు ఆయన ఖమ్మం వచ్చే విధంగా పార్టీ ఏర్పాట్లు చేసింది. ఈయన బహిరంగ సభ విజయవంతం కావడానికి అస్సాం, గుజరాత్, గోవా రాష్ట్రాలనుండి బీజేపీ ఎమ్మెల్యేలు గత వారం రోజుల నుండి సత్తుపల్లి నియోజకవర్గంతో పాటు పలు నియోజకవర్గాలలో ఆ పార్టీ స్థానిక నాయకులతో కలిసి పార్టీ పరిస్థితి మరియు జన సమీకరణను సమీక్షిస్తూ ఉన్నారు. సత్తుపల్లి నుండి ఆర్టీసీ బస్సులలో బహిరంగ సభకు తరలి వెళ్లారు. నియోజకవర్గ నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, ఆ పార్టీ నాయకులు ఎస్‌కె. రహీం తుల్లా, ఎస్‌కె. సుబాని, భీం రెడ్డి సత్యనారాయణరెడ్డి, యలమంచి ప్రసాద్, శాలి కృష్ణ, స్వామి, బండి వేణు గోపాల్‌రెడ్డి బండి ఆంజనేయులు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పశుమర్తి సుదర్శన్ తదితరుల ఆధ్వర్యంలో బహిరంగ సభకు తరలి వెళ్లారు.

## అప్పారావును సన్మానించిన డా. మట్టా



సత్తుపల్లి, ఆగస్టు 27, (ప్రభాతవార్త):

సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామానికి చెందిన నరుకుళ్ల అప్పారావును ఇటీవల కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసీ కార్యదర్శిగా నియమించింది. కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా పని చేస్తున్న అప్పారావును ఐఎన్‌టియుసీ సింగరేణి ఏరియా కార్యదర్శిగా నియమించినందుకు సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాలులో ఆదివారం డా. మట్టా దయానంద్, రాఘమయి లు అప్పారావుకు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం నరుకుళ్ల అప్పారావు మనుమడు చిరంజీవి దార్విక్ చౌదరి పుట్టిన రోజు సందర్భంగా డా. మట్టా దంపతులు చిరంజీవిని ఆశీర్వదించారు.

## చిన్నారి అన్విత సాయికి నృత్య భారతి అవార్డు

సత్తుపల్లి, ఆగస్టు 27, (ప్రభాతవార్త):



భారత 76 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సదర్భంగా సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో నటరాజ నృత్య నికేతన్, శ్రీ లలిత కళా నికేతన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ సంఘీత నృత్యోత్సవ 8 లో చిరంజీవి హేమ అన్విత సాయి అద్భుతమైన ప్రదర్శనను కనబరిచినందుకు నృత్య భారతి అవార్డును అందించారు. తెలంగాణ రాష్ట్ర తెలుగు రైతు సంఘం కార్యదర్శి బొంత భాస్కర్‌రావు మనుమరాలు హేమ అన్విత సాయి అద్భుతమైనటువంటి నృత్య ప్రదర్శన చేసి అవార్డును పొందడం పట్ల చిన్నారిని పలువురు అభినందించారు.




## మొక్కలు నాటిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు



కల్లూరు, ఆగస్టు 27, (ప్రభాతవార్త)

హరితహారం కార్యక్రమంలో మెగా ప్లాంటేషన్ ఒక రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా కల్లూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉబ్బన ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో మీడియా మిత్రులు ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ మనం నాటే ప్రతి మొక్కకు ప్రాణం పోయాలని, నాటిన ప్రతి మొక్కకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు మొక్కలను బ్రతికించే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు వేమ రాంబాబు, వినుకొండ శ్రీనివాసరావు, కాగిత రామారావు, డిఎస్. వర్మారావు, రాథోడ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సండ్రను సన్మానించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు



కల్లూరు, ఆగస్టు 27, (ప్రభాతవార్త)

సత్తుపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అధిష్ఠానం నుండి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు చోటు దక్కిన తరువాత తొలి సారిగా కల్లూరు విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను ఆదివారం కల్లూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉబ్బన ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు హాజరై ఎమ్మెల్యే సండ్రను శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కొప్పారపు బలరాం, వేమ రాంబాబు, కాకిత రాంబాబు, డిఎస్. వర్మారావు, వినుకొండ శ్రీను, రాథోడ్ శ్రీను, నంద్యాల అనిల్‌కుమార్, ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, కామా క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## చేతకాని హామిలిచ్చే నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



తల్లాడ, ఆగస్టు 27, (ప్రభాతవార్త)

మాయమాటలతో ప్రజల ముందుకు వచ్చి చేతకాని హామిలిచ్చే నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో దివ్యాంగులకు ప్రభుత్వం రూ. 3,016/-ల నుండి రూ. 4,016/-లకు పెంచటంతో మంజూరైన ప్రొసిడింగ్‌ను వికలాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంలో వికలాంగులకే అధిక ప్రాధాన్యత కల్పించటం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వికలాంగులను ఆప్యాయంగా పలకరించారు. గత ప్రభుత్వాలు రూ. 200/-లు పెన్షన్ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రావణమాస బోనాలు

**కామేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కామేపల్లిలో ఆదివారం శ్రావణమాస బోనాల వేడుకలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కామేపల్లిలోని గొల్ల బజార్, ఎంపీ సెంటర్, శివాలయం వీధి, ప్రధాన వీధి, గోపాలపురం తదితర ఆవాస ప్రాంతాల నుండి మహిళలు బోనాలు ఎత్తుకొని సామూహికంగా బయలుదేరి ప్రధాన సెంటర్లోని గ్రామదేవత బొడ్రాయి వద్దకు చేరుకొనిచేరుకొని పూజలు





నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మేళ తాళాలతో సాంప్రదాయ నృత్యాలతో ప్రదర్శనగా ముత్యాలమ్మ దేవాలయం చేరుకొని తమ మొక్కులు చెల్లించారు. గ్రామం అంతా పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. అదే విధంగా పెద్ద చెరువు వద్ద ముత్యాలమ్మ అమ్మవారికి సైతం పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో చిన్నారులు బోనాలతో తరలిరావడం అందరిని ఎంతగానో ఆకట్టుకుంది.




## తుమ్మల వర్గం ఆత్మీయ సమ్మేళనం

**తిరుమలాయపాలెం, ఆగస్టు 27, ప్రభాతవార్త :**



మండలంలోని దమ్మాయిగూడెం సాయిగణేష్ ఫంక్షన్ నందు తుమ్మల వర్గీయులు ఆత్మీయ సమ్మేలనంకు హాజరైన వందలాది మంది తుమ్మల అభిమానులు ఉప ఎన్నికల్లో గెలిచి పాలేరులో వందల కోట్లతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పాలేరు ప్రజల చిరకాల కోరిక బీడు భూములకు సాగునీరు అందించేందుకు ఎంతో అఖండ దీక్షతో ఖమ్మం జిల్లా భద్రాచలంలో నడయాడిన రాముని గుడి నిర్మాణం చేసిన మన పాలేరు, నేలకొండపల్లి వాసి భక్త రామదాసు పేరుతో చేపట్టిన పాలేరు ఎత్తిపోతల పథకానికి భక్త రామదాసు నామకరణం చేసి పాలేరు ప్రజల కాళ్ళు కడిగిన తుమ్మల నాగేశ్వరరావు 2018ఎలక్షన్‌లో సొంత పార్టీ వారే వెన్నుపోటు పొడిచి ఓడించిన వ్యక్తులను కందాళ ఉపేందర్‌రెడ్డి వెంట ఉన్నారని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి అధికార పరాఈటకి రావడంతో తుమ్మల నాగేశ్వరరావు బీఆర్ఎస్‌లో ఉన్న వర్గాన్ని పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వీరు ఎమ్మెల్యే కందాళ తుమ్మల వర్గమా అనేది ప్రశ్నార్ధకంగా మారింది. ప్రస్తుతం ఉన్న కందాళ వర్గానికి ఈ వర్గం దూరంగా ఉన్నట్టు తెలుస్తుంది. ఎమ్మెల్యే కందాళకి అనుకూలంగా ఉండే అవకాశం ఉంది.

## బీజేపీ, బీఆర్ఎస్ దొందు దొందే...

**కామేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:**
ఖమ్మంలో జరిగిన బిజెపి అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను పంపడం సిగ్గుచేటని కామేపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి ఆదివారం అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకే గూటి పక్షులని ఆరోపించారు. వీరిద్దరు అందరి ముందు కుస్తీ... తెరవెనుక దోస్తీ అన్నట్లు నటిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గతలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనగర్జన సభకు బస్సులు కావాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కోరితే ఆర్టీసీ బస్సులు ఇవ్వకుండా సభను అడ్డుకోవాలని చూసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, రవాణా శాఖ మంత్రి పువ్వాడ నేడు బీజేపీ పార్టీ చేపట్టిన సభకు అమిత్ షా వస్తుంటే బస్సులు ఇవ్వడం పద్ధతేనా అంటూ..? ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి బీజేపీ బీటీం అన్న ఆయన కేవలం కల్వకుంట్ల కవిత అరెస్ట్‌ను ఆపేందుకే కేసీఆర్ బీజేపీ ముందు తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆయన అన్నారు.

## అమిత్ షా సభకు తరలివెళ్లిన బిజెపి శ్రేణులు

**తుంగతుర్తి 27 ప్రభాతవార్త**



మండల కేంద్రం నుంచి ఖమ్మంలో బిజెపి పార్టీ తలపెట్టిన రైతు గోస-బిజెపి భరోసా అమిత్ షా బహిరంగ సభకు ఆదివారం బిజెపి పార్టీ శ్రేణులు వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కెసిఆర్‌కు త్వరలో జరిగే ఎన్నికల్లో పరాభవం తప్పదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీంద్రరావు, మండల పార్టీ అధ్యక్షుడు గాజుల మహేందర్, లింగయ్య, నరేష్, వెంకన్న, రవి, పొడేటి సాయికృష్ణ, నవీన్, నరేష్, నాగరాజు, సాయికృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు



**సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త**
జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న వార్షిక పవిత్రోత్సవములు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవరు_ల వేణుగోపాలాచార్యులు పవిత్రోత్సవముల వైభవాన్ని భక్తులకు తెలిపారు. స్వామి వారికి జరిగే ఆరాధనలు ఉత్సవ లోపములను నివారించుటకై పవిత్రోత్సవములు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారికి 108 కలశములతో పంచామృతాలతో తిరుమంజనస్నపనం నిర్వహించారు. తదనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాలు అలంకరించారు. భక్తులకు పవిత్ర మాలలు శేషమాలలు ధరించారు. భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేసిన అనంతరం తదియారాధన అన్నప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీహరి ఆచార్యులు, సంకర్షణ ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు, రామానుజచార్యులు, వికాస తరంగిణి, ఆండాల్ గోష్టి భక_ బృందం, బజ్జూరి కృష్ణయ్య, గజ్జల రవీందర్, దంతాల నాగరాజు, చీకూరి శ్రీనివాస్, గవ్వ వనజ, జ్ఞానకుమారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల బండ్ల వ్యాపారులకు ఉచితంగా లక్ష రూపాయలు రుణం ఇవ్వాలి



**సూర్యాపేట రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త**
పట్టణంలో ఉన్న వందలాది పండ్ల వ్యాపారులకు లక్ష రూపాయలు ఉచిత రుణం మంజూరు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన పండ్ల బండ్ల వ్యాపారుల సంఘం పట్టణ మహాసభ పొలగాని పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండ్ల బండ్ల చిరు వ్యాపారులు ఉదయం నుండి రాత్రి వరకు నిలబడి ఎండకు, వానకు తడిసి వ్యాపారం రోజంతా చేస్తే వచ్చే మూడు, నాలుగు వందలకు కుటుంబాలు గడిచే పరిస్థితి లేదన్నారు. షాపు యజమానులు, పోలీసులు పెట్టే ఇబ్బందులు అనేకం ఉన్నాయని ఆయన ఆరోపించారు. తోపుడు బండ్లు ఉచితంగా ఇవ్వాలని, పండ్లు అమ్మే అడ్డాలు కేటాయించాలని, పోలీసులు వేధింపులు ఆపాలని, పండ్ల బండ్ల ముందు ట్రాక్టర్లలో, ఆటోలలో పండ్లు పెట్టి అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి స్థలం, గృహలక్ష్మి పథకం అమలు చేయాలని, అర్హులైన వారికి ఆసరా ఫించన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా తిరుకళ్యాణ మహోత్సవం



**నేలకొండపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:**
నేలకొండపలి_ గ్రామం లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం నందు రెండు రోజుల పాటు జరుగనున్న అష్టోత్తర శతకలశ అభిషేక సహిత సుదర్శన నారసింహ హవనమును పురస్కరించుకుని రెండవ రోజైన ఆదివారం శ్రీభూనికా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఉదయం 8గంటలకు శ్రీసుదర్శన నారసింహ మహలక్ష్మీ, హవనములను వేదపండితులు జరిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు నారాయణసేవా (అన్నదానం) నిర్వహించారు. దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి పి.నారాయణాచార్యులు, అర్చకులుతూపురాణి మధుసూదనాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు పూజా కార్యక్రమాలుజరిపారు. భక్తులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్యాలమ్మతల్లికి జలాభిషేకం



**నేలకొండపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:**
నేలకొండపలి_ గ్రామం నందు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముత్యాలమ్మతల్లికి జలాభిషేకం నిర్వహించారు. డప్పులు, మేళ్ళతాళ్ళాలతోమహిళలు నీళ్ళ బిందెలను నెత్తిన పెట్టుకుని కట్టలమ్మచెరువు వద్దకు ఊరేగింపుగా తీసుకు వెళ్ళి ముతా ్యలమ్మతల్లికి జలాభిషేకం చేసి పూజలు చేసి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం, ఆటపాటలతో మహిళలు సందడి చేసారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులపెద్దలు, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## 63వ రోజుకు నిరాహారదీక్షలు



**నేలకొండపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:**
తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల పార్ట్‌టైమ్ స్వీపర్‌లు నేలకొండపల్లిలోని పిఎస్సార్ సెంటర్ నందు చేస్తున్న రిలేనిరాహారదీక్షలు ఆదివారం నాటికి 63వ రోజుకు చేరాయి. పార్ట్‌టైమ్ స్వీపర్‌లకు కనీస వేతనం రూ.27వేలు ఇవ్వాలని, తొలగించిన స్వీపర్‌లను విధులలోకి తీసుకోవాలని, చనిపోయిన స్వీపర్‌ల వారసులకు ఉద్యోగం ఇవ్వాలని, రూ.15లక్షలు ఇన ్సరెన్స్ చెల్లించాలని వారు డిమాండ్ చేస్తూ నినాదాలు చేసారు. ఈ రిలేనిరాహారదీక్షలో ప్రభుత్వ పార్ట్‌టైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడుషేక్.ఇమాంమ్‌ఖాదర్, జిల్లా ఉపాధ్యక్షుడు బాల్య, నాయకులు బి.రాములు, హుస్సేన్, అంజయ్య, సుఖియా పాల్గొన్నారు.

# తుది ఓటరు జాబితా సిద్ధం చేయాలి

## ఓటర్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, ఆగస్టు 27, ప్రభాతవార్త :** జిల్లాలో ఎలాంటి తప్పిదాలు లేని, సరైన తుది ఓటరు జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ స్థానిక జిల్లా అటవీ అధికారి, నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కేంద్రంలో తన ఓటు ఉన్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఫారాలు స్వీకరించింది, ఓటుకు ఫోన్ నెంబర్ ట్యాగ్ చేసింది, పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంతమంది ఓటర్లు ఉన్నది, ఎంత మంది 18,19 వయస్సు గల ఓటర్లు ఉన్నది, ఓటరు నిష్పత్తిలో ఎంత మంది ఉండాల్సింది అడిగి తెలుసుకున్నారు. సెక్టారు అధికారులు తమ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సందర్శన చేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్తను సేకరించే సానిటేషన్ వాహనాల ద్వారా స్పెషల్ క్యాంపెయిన్ దే ను గురించి ప్రజలకు తెలియజేసేలా వాయిస్ సందేశాన్ని ప్రచారం



చేయాలన్నారు. స్పెషల్ క్యాంపెయిన్ డేలు నిర్వహించే చోట బ్యానర్లను ఏర్పాటు చేయాలని, ఓటరు జాబితాలో ఫోటో, ఇతర మార్పులు ఉన్నట్లయితే వాటిని ఫామ్8 ద్వారా ఓటర్లతో నమోదు చేయించేలా బిఎల్ఓలు చర్యలు చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓ రిజిస్టర్, ఓటర్ల నమోదు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. అక్టోబర్ 1,2023 నాటికీ 18 సంవత్సరాలు నిండిబోయే వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 2,3 తేదీల్లో పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరల్ హార్డ్ కాపీ, అన్ని రకాల ఫారాలతో అందుబాటులో ఉంటారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సిహెచ్. స్వామి, రామకృష్ణ, ఎన్నికల డిటి సంపత్, అధికారులు తదితరులు వున్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లాకలెక్టర్ డాక్టర్ ప్రియాంక

**కొత్తగూడెం, ఆగస్టు 27 - ప్రభాతవార్త:**



అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే యువతీ, యువకులు నూతన ఓటరుగా నమోదు కావడం, మరణించిన ఓటర్లు జాబితా నుంచి తొలగింపు, పోలింగ్ కేంద్రం కానీ, చిరునామా కానీ మారిన ఓటర్లు మార్పులు, చేరునపలు కోసం 26,27తేదీల్లో నూతన ఓటరు నమోదుకు 4041, తొలగింపునకు 557 మంది, మార్పులు చేర్పులకు 1820 ధరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ప్రత్యేక క్యాంపుల్లో వచ్చిన ధరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించామని చెప్పారు. ఇంకనూ ఎవరైనా ఉంటే నూతన ఓటరుగా నమోదు కావాలని అన్నారు.



# భద్రాద్రి రామయ్యకు భారీగా విరాళాలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి పలువురు భక్తులు భారీగా విరాళాలు అందజేశారు. ఆదివారం సెలవు దినం కూడా కావడంతో భద్రాద్రి దేవస్థానం అంతా రామనామంతో మారుమ్రోగింది. ముందుగా మున్నంగి నాగేశ్వరరావు, లక్ష్మి దంపతులు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రూ.70,101లను విరాళంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి అందజేశారు. అదేవిధంగా రాజమండ్రికి చెందిన గరుడా నాగేంద్రవరప్రసాద్ శాంతిశ్రీ దంపతులు రూ.1,00,002లను విరాళంగా సమర్పించారు. రాజమండ్రికి చెందిన డీ.ఎస్.ఎం లక్ష్మి రూ.1లక్ష సమర్పించారు. అనంతరం హైద్రాబాద్ పట్టణానికి చెందిన సుబ్రహ్మణం రూ.1లక్ష, సికింద్రాబాద్‌లోని రామచంద్రన్ కాలనీకు చెందిన నందూరి సీతారామయ్య రూ.1లక్ష విరాళం సమర్పించారు. వీరందరికి శ్రీస్వామి వారి ప్రత్యేకపూజల అనంతరం దేవస్థానం ఆవరణంలో శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



# భద్రాద్రి రామయ్య సేవలో రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ గౌరీశంకర్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ గౌరీశంకర్ దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదం, అక్షతలు వితరణ గావించారు.

# ఆదివాసీ కాంగ్రెస్ కమిటీలో పదవుల లొల్లి

## -తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ స్టేట్ కో.ఆర్డినేటర్ పదవికి నరేష్ రాజీనామా

## -గత రెండు రోజుల క్రితం కొత్తగూడెం జిల్లా చైర్మన్‌గా ఉన్న ఉబ్బా వేణును తొలగించడంతో అసంతృప్తి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ కమిటీలోని ఆదివాసీలైన కోయ తెగ వారికి అన్యాయం జరిగిందంటూ పదవులు ఇచ్చినట్టే ఇచ్చి తొలగించడంపై పలు ఆదివాసీ కాంగ్రెస్ నాయకులు అసంతృప్తితో ఉన్నారు. గత కొన్ని రోజుల క్రితం ఆదివాసీ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా దుమ్ముగూడెం మండలం అంజిపాక గ్రామానికి చెందిన ఉబ్బా వేణును కాంగ్రెస్ పెద్దలు నియమించారు. ఈ సందర్భంగా అతడికి గాంధీ భవన్‌లో మాణిక్యరావుఠాక్రే సమక్షంలో నియామక పత్రాన్ని అందించారు. కాగా గత రెండు రోజుల క్రితం ఉబ్బా వేణును తొలగించి లంబాడా సామాజిక వర్గానికి చెందిన రవి అనే వ్యక్తికి జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించడంతో పలువురు ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తాజాగా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కో. ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామానికి చెందిన తెల్లం నరేష్ ఆ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ డా.తేజావత్ తెల్లయ్యనాయక్‌కు రాజీనామా పత్రాన్ని ఆదివారం పంపించారు. ఆదివాసీ కాంగ్రెస్ పార్టీలో కోయ సామాజిక వర్గానికి చెందిన వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా ఉబ్బా వేణును తొలగించడంతో తన సామాజిక వర్గానికి తీవ్రంగా అన్యాయం జరిగిందని ఆ రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. ఆదివాసీ సంఘాలు, సీనియర్ ఆదివాసీ నాయకుల అభిప్రాయాలకు అనుగుణంగా రాష్ట్ర కో.ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా పత్రంలో నరేష్ పేర్కొన్నారు.

# నేడు శ్రీరామకోటి పుస్తకాల నిమజ్జనం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి భక్తులచే సమర్పించబడిన శ్రీరామకోటి పుస్తకాలను నేడు (సోమవారం) మధ్యాహ్నం 3 గంటలకు సాంప్రదాయబద్ధంగా మంగళ వాయిద్యాములతో అర్చకులు, వేదపండితుల మంత్రోచ్చారణములతో ఊరేగింపుగా ఆలయం నుండి తీసుకుని వెళ్ళి బ్రిడ్జిపై నుండి పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనం చేయబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గోదావరి నదిపూజ, రామకోటి పుస్తక పూజ, నదీహారుతులను నిర్వహించి తదుపరి రామకోటి పుస్తక నిమజ్జనోత్సవము జరుగునని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీకాశీగంగాభవాని అమ్మవారి జాతరను జయప్రదం చేయండి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నదీ తీరాన తరతరాలుగా వెలసి ఉన్న శ్రీకాశీగంగాభవాని అమ్మవారి జాతర మహోత్సవములు సెప్టెంబర్ 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షులు కరుకు నర్సింహారావు, గౌరవ అధ్యక్షుడు ముసలి రాంబాబులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సెప్టెంబర్ 7వ తేదీన అమ్మవారికి ఉదయం పాలతో అభిషేకములు, ప్రత్యేక అలంకరణ, కుంకుమ పూజా కార్యక్రమాలు, అన్నసంతర్పణ, సాయంత్రం దుమ్ముగూడెం పురవీధుల్లో మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో విచిత్ర వేషధారణలతో అఖండ దీపంతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, గోదావరినదిలో తెప్పోత్సవం కార్యక్రమం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీకాశీగంగ అమ్మవారిని దర్శించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. గంగపుత్ర సంఘం, దుమ్ముగూడెం గ్రామస్తుల సహాయసహకారాలతో ఈ జాతరను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.